బదిలీల్లో అక్రమాలపై ఆరా

- ఈవోఆర్డీలు, కార్యదర్శులను విచారిస్తున్న డీఆర్వో

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీల బదిలీల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ ప్రారంభమైంది. 'బదిలీ లైనా.. పదోన్నతులైనా డీపీవో కార్యాలయాల్లో పండగే' శీర్షికన ఈనెల 8న 'ఈనాడు' ప్రధాన సంచికలో కథనం ప్రచురితమైంది. దీనికి ప్రభుత్వం స్పందించింది. ఈమేరకు బదిలీలపై విచారణ చేపట్టాలని పీఆర్ కమిషనర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించడంతో విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. డీఆర్వో చిరంజీవికి విచారణ బాధ్యతలను కలెక్టర్ అప్పగించడంతో ఆయన గత మూడు రోజులుగా పలువురిని విచారిస్తున్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికి బదిలీ చేశారు.. ఎవరు సిఫార్సు లేఖ ఇచ్చారు. బదిలీ ప్రక్రియ పూర్తైన తర్వాత పూర్వ డీపీవో నాగరాజనాయుడుకు సొమ్ము చెల్లించారా.. తదితర వివరాలు ఆరా తీస్తున్నారు.

○ ఆదోని డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో పనిచేసే ముగ్గురు ఉద్యోగులు గత అయిదేళ్లుగా కర్నూలు డీపీవో కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. గత నెలలో జరిగిన బదిలీల్లో వీరు ముగ్గురు తిరిగి డీపీవో కార్యాలయంలో పనిచేసేలా పూర్వ డీపీవో నాగరాజనాయుడు ఆదేశాలు జారీ చేశారు. కాగా వారి డిప్యుటేషన్లు రద్దు చేసి ఆదోనికి పంపనున్నారు.

రాజకీయ పెత్తనం.. మూతపడ్డ దుకాణం



దైవందిన్నెలో మూసి వేయించిన మద్యం దుకాణం

జిల్లాలో మద్యం దుకాణాలపై రాజకీయ పెత్తనం ఎక్కువైంది. తాజాగా ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో మాజీ ప్రజాప్రతినిధి వర్గానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోగా మరుసటి రోజే ప్రస్తుత ప్రజాప్రతినిధి వర్గీయులు దాడి చేసి దుకాణాన్ని మూయించారు. అప్పాబజార్ శేఖర్ ప్రోద్బలంతో అంపయ్య, వెంకటేశ్, రామచంద్ర, తోట రామాంజనేయులతోపాటు మరికొందరు దాడి చేసినట్లు బాధితుడు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

ఆమెలో కలవరం

ఆదివారం ప్రత్యేకం

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆరోగ్యశ్రీ కింద ఏటా సుమారు 12 వేల మంది మహిళలు చికిత్స పొందుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కర్నూలు సర్వజన వైద్యశాలలోని క్యాన్సర్ యూనిట్ విభాగానికి ప్రతి నెలా రొమ్ము క్యాన్సర్ బాధితులు 10, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడి చికిత్సకు వచ్చేవారు 6 నుంచి 10 మంది ఉంటున్నారు. ప్రైవేటు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లోనూ ప్రతి నెలా సుమారు 10 కేసులు వస్తున్నాయి. జీవన శైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు, ఊబకాయం తదితర సమస్యల కారణంగా మహిళలు వీటి బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు.

■ మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ బాధితులు

■ వైద్య ఆరోగ్య శాఖ సర్వేలో గుర్తింపు

ప్రాథమిక దశలో గుర్తించలేక

● చాలా మంది ప్రాథమిక దశలో గుర్తించలేకపోతున్నారు. ప్రాథమిక పరీక్షలపై అవగాహన లేకపోవడంతో సమస్య తీవ్రమవుతోంది. మరికొందరు సమస్యను గుర్తించినా దాచిపెడుతున్నారు. జబ్బు తీవ్రమైనప్పుడు కుటుంబ సభ్యులకు చెప్పి ఆసుపత్రులకు వస్తున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 35 నుంచి 45 ఏళ్ల మహిళలకు ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజస్) కింద క్యాన్సర్ పరీక్షలు చేసేలా ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ఇచ్చారు. కర్నూలు జిల్లా పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్‌సీల్లో ఈ ఏడాది రొమ్ము క్యాన్సర్ 82, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బాధితులు 71 మందిని గుర్తించారు. వాస్తవానికి గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి అవగాహన లేక క్యాన్సర్‌ను గుర్తించడం లేదు. చివరి దశలో తెలుసుకుంటున్నారు. అప్పటికీ పరిస్థితి చేయి దాటిపోతుండటంతో ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యులు చెబుతున్నారు.

ఇక్కడ అందుబాటులోకి తీసుకొస్తే..

కర్నూలు సర్వజన వైద్యశాలలోని క్యాన్సర్ యూనిట్‌లో ప్రాథమిక పరీక్షలే చేస్తున్నారు. మామోగ్రామ్ పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో చివరికి బాధితులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. దీనికి పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది.



ప్రతి బుధవారం ప్రత్యేక ఓపీ

30 నుంచి 40 ఏళ్ల వయస్సు వారు తప్పనిసరిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి. 40 ఏళ్లు దాటినవారు మామోగ్రామ్ పరీక్షలు చేయించుకోవాలి. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీహెచ్‌సీ స్థాయిలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఎవరికైనా అనుమానాలుంటే సర్వజన వైద్యశాలలోని క్యాన్సర్ విభాగంలో ప్రతి బుధవారం ప్రత్యేక ఓపీ ఉంటుంది. అక్కడ పరీక్షలు చేయించుకోవచ్చు.

- డా.శ్రీలక్ష్మి, గైనిక్ విభాగాధిపతి

● నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గానికి చెందిన వెంకటమ్మ (45) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమెకు రొమ్ముపై చిన్న కణితి ఏర్పడింది... ఏమీ కాదని పట్టించుకోలేదు.. తర్వాత అది పెరుగుతూ వస్తుండటంతో భయపడి ఇటీవల కర్నూలు సర్వజన వైద్యశాలలోని సర్జికల్ విభాగానికి వచ్చారు. వైద్యులు పరిశీలించి రొమ్ము క్యాన్సర్‌గా నిర్ధారించారు.

● కర్నూలు నగరానికి చెందిన రామాంజనమ్మ (31) ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సర్వజన వైద్యశాలకు వచ్చారు. పరీక్షలు చేయగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌గా గుర్తించారు.. ప్రస్తుతం కిమోథెరపీ చేస్తున్నారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో అతివలను క్యాన్సర్ కోరలు చిదిమేస్తున్నాయి. రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడే మహిళల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. చాలా మంది ప్రాథమిక దశలో గుర్తించడం లేదు.. వ్యాధి ముదిరి ప్రాణాల మీదికొస్తోందని లేదని ఇటీవల ఆరోగ్యశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది.

-కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే

అంకాలజీ	2019-20	2020-21	2021-22	2022-23	2023-24	2024-25
సర్జికల్	1992	3658	4936	5124	2775	2109
మెడికల్	2569	4125	5236	5796	6164	2814
రేడియేషన్	1802	3512	4239	4939	5594	2418

మామోగ్రామ్ పరీక్ష తప్పనిసరి

మహిళలు ఎక్కువగా 30 నుంచి 40 ఏళ్ల వయస్సులో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారు. గతంలో ఎవరికో ఒకరిద్దరికి వచ్చేది. ప్రస్తుతం బాధితులు పెరిగిపోయారు. 30 ఏళ్లు దాటినవారు ఏడాదికొకసారి రొమ్ము పరీక్షలు, 40 ఏళ్లు దాటినవారు మామోగ్రామ్ పరీక్షలు చేయించుకోవాలని, స్వీయ పరీక్షలపై అవగాహన పెంచుకుంటే తొలి దశలోనే వ్యాధిని గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

హెచ్‌పీవీ టీకాతో రక్షణ

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించేందుకు ఏడాదికోసారి పాప్‌స్మియర్ పరీక్షలు చేయించుకోవాలి. దీనిద్వారా ఏదైనా ఇన్ఫెక్షన్లు ఉంటే ముందుగానే తెలుస్తుంది. ప్రస్తుతం హెచ్‌పీవీ టీకాలు అందుబాటులోకి ఉన్నాయి. దీని విలువ రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ఉంటుంది. 9-15 ఏళ్ల వయస్సు పిల్లలకు ఒక డోసు వేయించినా చాలని వైద్యులు చెబుతున్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే నియంత్రణ

- డా.ప్రకాశ్, డైరెక్టర్, క్యాన్సర్ ఆస్పత్రి

రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే శస్త్రచికిత్స ద్వారా నియంత్రించవచ్చు. 2, 3 స్టేజీల్లో ఉన్నప్పుడు మొదట కిమో, రేడియోథెరపీ చేస్తారు. కొద్దిగా తగ్గిన తర్వాత శస్త్రచికిత్స చేస్తారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్.. ప్రధానంగా ప్రాథమిక దశలో ఉంటే శస్త్రచికిత్స ద్వారా లేదా స్టేజీ 2, 3 దశల్లో ఉంటే కిమో, రేడియోథెరపీ ఇవ్వాల్సి ఉంటుంది.



అవగాహన కల్పిస్తున్న ఎస్పీ బిందుమాధవ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులు పెట్టొద్దు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ప్రతి వ్యక్తికి స్వీయ గౌరవం ఉంటుందని, దానిని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని.. ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జి.బిందు మాధవ్ హెచ్చరించారు. కర్నూలు వైద్య కళాశాలలో ర్యాగింగ్ నివారణపై వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక చెడు సంస్కృతి అని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ ర్యాగింగ్‌ను తెలియక చేశామని చెబితే చట్టం ఒప్పుకోదని.. చట్టం తనపని తాను చేసుకుపోతుందని అన్నారు. సీనియర్లు అన్న భావనతో జూనియర్ విద్యార్థులను వేధిస్తే కేసులు నమోదవుతాయని.. ఫలితంగా భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ మాట్లాడుతూ ఎన్ఎంసీ, వర్సిటీ నిబంధనల ప్రకారం ర్యాగింగ్ విషయంలో కఠినంగా ఉంటామని, విద్యార్థులెవరూ భయపడొద్దని చెప్పారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తెలపాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ప్రభాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు డా.సాయిసుధీర్, డా.విజయానంద్‌బాబు, డా.హరిచరణ్, డా.రేణుకాదేవి పాల్గొన్నారు.

నీరు ఇంకింది.. గడ్డి పెరిగింది

ఇక్కడ కనిపిస్తున్నది మైదానం అనుకుంటే పొరపాటే.. ఇది 2017-18లో తెదేపా ప్రభుత్వం సుమారు రూ.20 కోట్లతో నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకు. దీన్ని 12 గ్రామాలు, 40 వేలకు పైగా జనాభాకు తాగునీటిని అందించేందుకు నిర్మించారు. 2019లో అధికారంలోకి వైకాపా ప్రభుత్వం తెదేపా హయాంలో నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం చుక్క నీరు లేకపోవడంతో పచ్చని గడ్డితో మైదానాన్ని తలపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. - న్యూస్‌టుడే, కౌతాళం



తుంగభద్రకు పోటెత్తిన వరద



కర్ణాటకలోని తుంగభద్రకు వరద పోటెత్తింది. జలాశయం ఎగువ ప్రాంతాలతో పాటు స్థానికంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద ప్రమాణం శనివారం 73,241 క్యూసెక్కులకు చేరుకుంది. ఈ నేపథ్యంలో అధికారులు ముందు జాగ్రత్తగా జలాశయం పది గేట్లు పైకెత్తి సుమారు 74,025 క్యూసెక్కులను నదికి విడుదల చేశారు. ప్రస్తుతం వస్తున్న వరద ప్రవాహం మరో వారం రోజులు కొనసాగే అవకాశమున్నట్లు ఇంజినీర్లు అంచనా వేస్తున్నారు. డ్యాం నీటిమట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుతం 1631 అడుగుల నిల్వ ఉంది. - న్యూస్‌టుడే, హొలహర్వి



తుంగలో కాలుష్య నురగలు



కర్నూలు నగరం మీదుగా ప్రవహించే తుంగభద్ర నది పూర్తిగా కలుషితమైంది. మురుగునీరు నేరుగా నదిలో కలుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అక్కడక్కడా మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటుచేసినా అవి పనిచేయడం లేదు. సంకల్‌బాగ్, పంప్‌హౌస్, రాఘవేంద్రస్వామి మఠం, బండిమెట్ట ప్రాంతాల్లో వ్యర్థాలు నేరుగా నదిలో కలుస్తున్నాయి. గోపాల్ దర్వాజా ప్రాంతంలో మురుగునీరు ఏకంగా జలపాతాన్ని తలపిస్తోంది. నీరు కలుషితమై ప్రజారోగ్యం దెబ్బతింటున్నా నగరపాలక అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. - ఈనాడు, కర్నూలు

29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఓటరు జాబితా సవరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అభ్యంతరాలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. ప్రత్యేక ఓటరు సంక్షిప్త సవరణ-2025 అంశంపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో ఆయన శనివారం టెలీ కాన్ఫరెన్సులో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించాల్సి ఉందన్నారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అభ్యంతరాలపై దృష్టి సారించాలని చెప్పారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో 625, ఆదోనిలో 520, ఎమ్మిగనూరులో 375 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మిగతా ప్రాంతాల్లోనూ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.

కప్పట్రాళ్ల అడవుల్లో అలజడి

- యురేనియం నాణ్యత అధ్యయనానికి రంగం సిద్ధం
- తవ్వకాల నిర్ణయంపై గ్రామస్థుల్లో భయాందోళనలు


యురేనియం నిక్షేపాలున్న కప్పట్రాళ్ల అటవీప్రాంతం

ఈనాడు, కర్నూలు: దేవనకొండ మండలం కప్పట్రాళ్ల అటవీప్రాంతంలో యురేనియం నిక్షేపాల పరిమాణం తెలుసుకోవడానికి 'అటామిక్ మినరల్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ రీసెర్చ్'(ఏఎండీ.) అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. కప్పట్రాళ్ల అటవీప్రాంతం 468 హెక్టార్లలో విస్తరించి ఉంది. 70 చోట్ల బోర్‌హోల్స్ తవ్వాలని మొదట నిర్ణయించారు. కౌలుట్లయ్యస్వామి ఆలయం ఉండటంతో రెండుచోట్ల బోర్ల డ్రిల్లింగ్ చేయడానికి అటవీశాఖ అనుమతులు నిరాకరించింది. ఈ నేపథ్యంలో 68 చోట్లనే తవ్వాలని ఏఎండీ అధికారులు నిర్ణయించారు. ఏడాది కిందటనే ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలతో వాయిదా పడింది. 6.80 హెక్టార్ల విస్తీర్ణంలో 68 చోట్ల నాలుగు అంగుళాల వ్యాసం ఉండే చిన్నపాటి 'బోర్‌హోల్స్' చేసి నమూనాలు సేకరించాలని నిర్ణయించారు.

నాలుగేళ్ల కిందటే ప్రాథమిక నిర్ధారణ

కప్పట్రాళ్ల అటవీప్రాంతంలో నాలుగేళ్ల కిందట కొన్నిచోట్ల తవ్వకాలు జరిపి యురేనియం నిక్షేపాలున్నాయని ప్రాథమికంగా నిర్ధారించారు. తాజాగా మరింత లోతైన అధ్యయనం చేయాలని నిర్ణయించారు. నమూనాల ఆధారంగా యురేనియం పరిణామం ఏ ప్రదేశంలో ఎక్కువగా ఉంది ? దాని నాణ్యత ఎంత ? దాన్ని తవ్వితే ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందా ? తదితర అంశాలు విశ్లేషించి తవ్వకాలపై కేంద్రం ఒక నిర్ణయానికి రానుంది. ఇందుకు కనీసం రెండేళ్ల సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. యురేనియం నిక్షేపాలు మంచి నాణ్యతతో సమృద్ధిగా ఉన్నాయని తేలితే వాటిని పూర్తిస్థాయిలో తవ్వడానికి అనుమతులు ఇస్తారు. అప్పుడు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారు.

ఆరు గ్రామాల్లో ఆందోళన

- కప్పట్రాళ్ల అటవీప్రాంతం పరిసరాల్లో కప్పట్రాళ్ల, జిల్లేడుగుడకల, పి. కోటకొండ, మాదాపురం, చెల్లెల చెలిమి, గుండ్లకొండ గ్రామాలున్నాయి. ఆరు గ్రామాల పరిధిలో సుమారు 20 వేల మంది నివసిస్తున్నారు. అటవీప్రాంతాన్ని ఆనుకుని సుమారు 30వేల ఎకరాల్లో వ్యవసాయభూములున్నాయి.
- యురేనియం తవ్వకాలు మొదలైతే తీవ్రమైన కాలుష్య సమస్య తలెత్తి అనారోగ్యాలకు గురయ్యే ముప్పు పొంచి ఉంటుందని ఆయా గ్రామాల వాసులు ఆందోళనకు గురవుతున్నారు. యురేనియం శుద్ధి కోసం ఏర్పాటుచేసే పరిశ్రమ నుంచి తీవ్ర కాలుష్యం విడుదలవుతుందని భయాందోళనలకు గురవుతున్నారు.

బోర్ల తవ్వకంతో ఎలాంటి ప్రమాదంలేదు - శ్యామల, డీఎఫ్‌వో, కర్నూలు

యురేనియం నమూనాల విశ్లేషణ కోసం ఏర్పాటుచేసే బోర్‌హోల్స్ కారణంగా ఎలాంటి కాలుష్య సమస్య తలెత్తదు.. కేవలం నాలుగు అంగుళాల వ్యాసంతోనే భూమిలోపలికి రంధ్రాలు తవ్వుతారు.. భూఅంతర్భాగాల నుంచి నమూనాలు తీస్తారు. ప్రస్తుతం నమూనాల సేకరణకు అవసరమైన భూమికోసం ఏఎండీ సంస్థ ఉన్నతాధికారులు అటవీశాఖ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేశారన్నారు. తవ్వకాలకు పూర్తిస్థాయి అనుమతులు ఇంకా ఇవ్వలేదన్నారు.



(c) eenadu

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

■ ఆన్‌జాబ్‌ట్రైనింగ్‌తో విద్యార్థులకు కొలువులు

■ ఉజ్వలభవితకు రాచబాట వేస్తున్న ఐటీఐలు

విద్యార్థులకు వివిధ అంశాల్లో తర్ఫీదు ఇవ్వడమేగాకుండా చక్కటి ఉద్యోగాలు సాధించేందుకు ఐటీఐలు కృషి చేస్తున్నాయి. ఇవి ఉజ్వల భవితకు బంగారుబాట వేస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో 1,617 మంది, 30 ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో 2,977 మంది వివిధ ట్రేడుల్లో పలు కోర్సుల్ని విద్యార్థులు అభ్యసిస్తున్నారు. నంద్యాల, బేతంచెర్ల, ఆలూరు, శ్రీశైలం ప్రభుత్వ ఐటీఐ కళాశాలల విద్యార్థులు 98 మంది గత నెల 28న, అక్టోబరు మొదటి వారంలో పలు అంశాల్లో నైపుణ్యాలు సాధించేందుకు కంపెనీలకు వెళ్లారు.

- న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

ఏయే కంపెనీలంటే...?

■ డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఫిట్టర్ విద్యార్థులు 22 మంది ఈ నెల 20న రేణిగుంటలోని డిక్సాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వెళ్లనున్నారు.

నంద్యాల	
ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు	: 5
విద్యార్థుల సంఖ్య	: 962
ప్రైవేట్ ఐటీఐ కళాశాలలు	: 16
విద్యార్థుల సంఖ్య	: 1,180

కర్నూలు	
ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు	: 3
విద్యార్థుల సంఖ్య	: 655
ప్రైవేట్ కళాశాలలు	: 14
విద్యార్థుల సంఖ్య	: 1,797


ఐటీఐ కళాశాలలో తర్ఫీదు పొందుతున్న విద్యార్థులు

ఎలక్ట్రీషియన్ విద్యార్థులు 19 మంది బెంగళూరులోని రైజింగ్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి, డీజిల్ మెకానిక్‌కు చెందిన 16 మంది, మోటారు మెకానిక్ కోర్సు చేస్తున్న ఆరుగురు కర్నూలు, వైఎస్సార్ జిల్లాలోని మేరూ ఆటో మొబైల్ కంపెనీలో శిక్షణకు సిద్ధంగా ఉన్నారు. వచ్చే వారంలో బెంగళూరులోని ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్ కంపెనీతో పాటు పలు కంపెనీల్లో తర్ఫీదుకు 71 మంది సివిల్ విద్యార్థులు వెళ్లనున్నారు.

గతేడాది ఆన్‌జాబ్ ట్రైనింగ్‌కు 330 మంది..

గతేడాది ఐటీఐ కళాశాలల విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) కింద పలు ప్రాంతాల్లోని ప్రైవేట్ కంపెనీలకు పంపించారు. డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో డీజిల్ మెకానిక్, వెల్డర్, మోటార్ మెకానిక్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్టు, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, వైర్‌మెన్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు తర్ఫీదు పొందుతున్నారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్టు, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, మెకానిక్ మోటార్ వెహికల్ ట్రేడులకు చెందిన 117 మంది విద్యార్థులకు గాను కర్నూలు, వైఎస్సార్ జిల్లాలోని టాటా మేరూ ఆటో మొబైల్స్‌కు 23 మంది, బెంగళూరు ఇండో ఎంఐఎం కంపెనీలో 41 మంది, హైదరాబాద్ ప్రగతి నగర్‌లోని ప్రీ మోల్డ్ కంపెనీలో 13 మంది, బెంగుళూరులోని మీనాక్షినగర్‌లోని యాంపినాల్ కంపెనీలో 40 మంది చొప్పున శిక్షణానైపుణ్యాలు పొందారు. జిల్లాలోని శ్రీశైలం, అవుకు, కర్నూలు జిల్లాలోని ఆలూరు, కర్నూలులోని డీఎల్టీసీ, తాండ్రపాడు బాలికల ఐటీఐ కళాశాలలకు చెందిన 213లో 123 మంది ఉద్యోగాలు పొందారు.

శిక్షణ కాలంలో..

ఇన్‌ప్లాంట్ కింద శిక్షణ పొందే విద్యార్థులకు నెలకు రూ.14 వేల నుంచి రూ.16 వేల వరకు స్టైఫండ్‌ను కంపెనీలు ఇవ్వనున్నాయి. కళాశాలలకు దగ్గరగా ఉండే కంపెనీలైతే రూ.8 వేల నుంచి రూ.10 వేలు ఇస్తున్నాయి. స్టైఫండ్‌తో పాటు వసతిని కల్పిస్తున్నారు. శిక్షణా కాలంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో తక్కువ ధరకు భోజన సదుపాయం కల్పిస్తున్నారు.

విడిపరికరాల తయారీ కంపెనీలో కొలువులు సాధించాం



డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్ ట్రేడులో ఇన్‌స్ట్రక్టర్ బద్దల్ ప్రసాద్ వద్ద రెండేళ్ల శిక్షణ పూర్తి చేశాం. గతేడాది ఆన్ జాబ్ ట్రైనింగ్ కింద బెంగళూరులోని రైజింగ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శిక్షణ పొందాం. ప్రతిభను గుర్తించిన కంపెనీ ఉద్యోగాలిచ్చింది. యంత్రాల విడిపరికరాల తయారీలో పనిచేస్తూ నెలకు రూ.16,500ల వేతనంతో పాటు వసతి కల్పిస్తోంది. డ్యూటీ సమయంలో ఒక పూట భోజనం అందిస్తోంది.

–మహేశ్వరరెడ్డి, ఎస్.మాలిక్, వన్నూర్‌బాషా

ఉద్యోగాలు సాధించేందుకు నైపుణ్యాలు దోహదం



డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మెషినిస్టు ట్రేడు అభ్యసించాం. ఆన్‌జాబ్ ట్రైనింగ్ కింద మూడు నెలల పాటు హైదరాబాద్‌లోని ప్రీ మౌల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తర్ఫీదు పొందాం. వెంటనే కంపెనీ ఉద్యోగాలిచ్చింది. నెలకు రూ.14 వేల వేతనంతో పాటు ఉచిత వసతి కల్పించడంతో భవిష్యత్తుపై బెంగ పోయింది.

–చాంద్‌బాషా, శివ, ఎం.గిడ్డయ్య

విద్యార్థులకు మంచి అవకాశం

- ఎస్.ప్రసాదరెడ్డి, ఐటీఐ కళాశాలల జిల్లా కన్వీనరు, నంద్యాల

ఐటీఐ కళాశాలల్లో చివరి సంవత్సరం అభ్యసించే విద్యార్థులకు ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ఇప్పిస్తున్నాం. ఇప్పటికే విద్యార్థులు పలు కంపెనీల్లో తర్ఫీదు పొందుతున్నారు. వచ్చే వారం నుంచి డిసెంబరు వరకు ఇంకొంతమంది వెళ్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక కంపెనీలు ఉచిత వసతిని, రాయితీ భోజనాన్ని అందిస్తూ కొలువుల్ని ఇస్తున్నాయి.

రూ.1.80 కోట్ల భూమికి ఎసరు

■ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడి పాత్ర ■ నకిలీ ఆధార్ కార్డు సృష్టించి రిజిస్ట్రేషన్

నిఘా విభాగం, న్యూస్‌టుడే: 'ఆదోని నియోజకవర్గంలో భూ కబ్జా మాట ఇక నుంచి వినపడదు. ప్రజలు స్వేచ్ఛగా తమ భూ వ్యాపారాలు చేసుకోవచ్చు. వైకాపా పాలనలో కొనసాగిన భూ కబ్జాలకు తన రాకతో ముగింపు పలికింది. గతంలో జరిగిన భూకబ్జాలపై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తా' ఈ మాటలు అన్నది ఆదోని ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టరు పార్థసారథి.

నేడు: ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి ప్రధాన అనుచరుడు డాక్టర్ రవికిరణ్ పట్టణంలో రూ.కోట్లు విలువ చేసే భూకబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ భూమిని ఎమ్మెల్యే అనుచరుడు డాక్టరు రవికిరణ్ నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని ఆదోని సబ్ రిజిస్ట్రార్‌కు బాధితులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే అనుచరుడు కబ్జాకు పాల్పడడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఏం జరిగిందంటే

ఆదోని పట్టణం ఎస్కేడీ కాలనీలోని సర్వే నంబరు 380ఏ, 379బీ ప్లాట్ నం.33సీలోని 6 సెంట్ల భూమిని కర్నూలు నగరంలో ఉంటున్న కె.లింగారెడ్డి భార్య కురవ హనుమంతమ్మ పేరుతో 1984 సంవత్సరంలో కొనుగోలు చేశామని హనుమంతమ్మ కుమారులు కురవ ఎంకే రాజశేఖర్, ఎంకే హరీశ్‌బాబు తెలిపారు. ఆ భూమిలో తమకు తెలిసిన వారు పశువుల మేత కోసం గడ్డివాము పెట్టుకొని స్థలానికి రక్షణగా ఉంటున్నారన్నారు. కాగా.. ఇటీవల రవికిరణ్ అనుచరులు ఆ భూమిలో ఉన్న గడ్డివామును దౌర్జన్యంగా ఖాళీ చేయించినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న బాధితులు ఆదోనికి వచ్చి విచారించగా తమ 6 సెంట్ల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గుర్తించారు.


కబ్జాకు గురైన స్థలం

నకిలీ పత్రాలు సృష్టించి..

డాక్టరు రవికిరణ్ తల్లి జయలక్ష్మి ఆధార్‌కార్డును హనుమంతమ్మ అనే పేరుతో నకిలీ ఆధార్ కార్డు సృష్టించారు. ఆ తర్వాత సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి రవికిరణ్ బావమరిది చిప్పల సురేశ్‌బాబు పేరుపై 6 సెంట్ల స్థలాన్ని ఈ నెల 16న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని బాధితులు వాపోయారు. ఈ విషయాన్ని శనివారం సాయంత్రం ఆదోని సబ్ రిజిస్ట్రార్ అజిమియాకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.


హనుమంతమ్మ పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన నకిలీ ఆధార్‌కార్డు



కురవ హనుమంతమ్మ అసలు ఆధార్‌కార్డు

ఆటో నుంచి జారిపడి మహిళ మృతి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: హెచ్.మురవణి గ్రామంలో ఎమ్మిగనూరు-కోసిగి రహదారిలో విద్యుత్తు ఉపకేంద్రం వద్ద గ్రామానికి చెందిన జయమ్మ (57) ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారి పడి మృతి చెందినట్లు ఎస్సై నిరంజన్‌రెడ్డి శనివారం తెలిపారు.

మద్యం దుకాణం ఏర్పాటుపై రగడ

☛ ఆలయం ఎదుట వద్దంటూ ఆందోళన

☛ ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన కాలనీవాసులు


ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్‌తో వాగ్వాదానికి దిగిన కాలనీవాసులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ప్రభాకర్ థియేటర్ సమీపంలో కొలువైన శంభులింగేశ్వరస్వామి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని మూసివేయాలని విరాట్ హిందూస్థాన్ సంఘం నాయకులు, భక్తులు, కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఆదోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. ఆలయానికి వేలాది మంది భక్తులు వస్తుంటారన్నారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ఆలయానికి వచ్చే భక్తులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్న మద్యం దుకాణాన్ని ఆలయ సమీపం నుంచి తొలగించాలని డిమాండు చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐ సైదుల్‌తో వాగ్వాదానికి దిగారు. మద్యం దుకాణం మూసివేసేంత వరకు కదిలేది లేదని భీష్మించారు. స్పందించిన సీఐ మద్యం దుకాణాన్ని మూసివేసి ఇతర ప్రాంతానికి తరలిస్తామని చెప్పడంతో భక్తులు, కాలనీ వాసులు శాంతించారు. జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ అడివేశ్, నర్సప్ప, శంబులింగే శైలేంద్ర గురస్వామి, కిశోర్, తాయన్న తదితరులు పాల్గొన్నారు.


ఆదోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించిన కాలనీవాసులు

యువకుడి వేధింపులు.. యువతి బలవన్మరణం

ఆస్పరి, న్యూస్‌టుడే: తనను ప్రేమించమని యువకుడు వేధింపులకు గురి చేయడంతో ఆస్పరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ మస్తాన్‌వలీ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించాలని వెంటపడి రోజూ వేధించేవాడు. ఈ నెల 18న(శుక్రవారం) యువతి కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో ఉన్న యువతి వద్దకు వచ్చిన యువకుడు ప్రేమించకపోతే చంపేస్తానని బెదిరించాడు. ఊర్లో నీవు ఎలా తిరుగుతావో చూస్తానని భయపెట్టాడు. ఆ యువతి ఆందోళన చెంది ఇంట్లో ఉన్న పురుగు ముందు తాగి పోడిపోయింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా యువతి నోట్లో నుంచి నురగ వస్తుండటం గమనించి వెంటనే ఆదోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు యువతి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శనివారం పేర్కొన్నారు.

16 ఏళ్ల అనంతరం ఇంటికొచ్చిన కుమారుడు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని అల్లుగుండు గ్రామంలో ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు 16 ఏళ్ల అనంతరం స్వగ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన సద్గురమ్మ, ఎర్రన్న దంపతుల కుమారుడు సుందర్‌రాజు 15 ఏళ్ల వయసులో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా హైదరాబాద్‌కు వెళ్లారు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా కనిపించకపోవడంతో తప్పిపోయినట్లుగా భావించారు. అయితే అతడు మళ్లీ 16 ఏళ్ల అనంతరం శనివారం స్వగ్రామానికి తిరిగి వచ్చారు.

కేంద్ర విజిలెన్స్ అధికారులమంటూ దందా

☛ ఐదుగురి అరెస్టు

ఓర్వకల్లు న్యూస్‌టుడే: కేంద్ర విజిలెన్స్ అధికారులమంటూ ఐదుగురు వ్యక్తులు జాతీయ రహదారిపై ఇష్టానుసారంగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. మరికొందరి వద్ద డబ్బులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, కర్నూలు గ్రామీణ సీఐ చంద్రబాబునాయుడు శనివారం వివరాలు వెల్లడించారు. గిద్దలూరుకు చెందిన మధుసూదన్, ఆళ్లగడ్డకు చెందిన అంకిరెడ్డి, నంద్యాలకు చెందిన మహేశ్, పాణ్యం మండలం మద్దూరుకు చెందిన రవికుమార్, ఓర్వకల్లు మండలం ఉప్పలపాడుకు చెందిన ఆవుల మధులు కలిసి శుక్రవారం రాత్రి ఓర్వకల్లు మండలం నన్నూరు సమీపంలోని రాగమయూరికి చెందిన గంగాధర్ ఇంటికెళ్లి తాము కేంద్ర విజిలెన్స్ అధికారులమని చెప్పారు. బియ్యం వ్యాపారం చేస్తున్నావని.. అరెస్టు చేస్తున్నామని బెదిరించారు. అరెస్టు చేయకుండా విడిచి పెట్టాలంటే రూ.2.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గంగాధర్ నుంచి రూ.10 వేలు తీసుకుని మిగతా నగదు కోసం బేరమాడుతుండగా పోలీసులు అక్కడికి చేరుకోవటంతో పారిపోయారు. గంగాధర్ ఫిర్యాదు మేరకు ఎస్సై సునీల్‌కుమార్ కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. గాలింపు చర్యల్లో భాగంగా హుసేనాపురం వద్ద శనివారం నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు వాహనాలు, 7 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బాబుప్రసాద్

ఇన్‌ఛార్జి సీఎఫ్‌గా శ్యామల

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: కర్నూలు అటవీ శాఖ సర్కిల్ సీఎఫ్ యశోదబాయి స్టడీ టూర్‌కు వెళ్లారు. ఆమె ఈనెల 29వ తేదీ వరకు స్టడీ టూర్‌లో ఉంటారు. ఈ నేపథ్యంలో పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను కర్నూలు డీఎఫ్‌వో శ్యామలకు సీఎఫ్‌గా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

దళారులను నమ్మి మోసపోవద్దు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: అగ్నివీర్ నియామక ప్రక్రియలో దళారులను నమ్మి మోసపోవద్దని గుంటూరు నియామక కార్యాలయ డైరెక్టర్ కల్నల్ పునీత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ పోస్టులకు సంబంధించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నవంబరు 10 నుంచి 15వ తేదీ వరకు కడప డీఎస్ఏ స్టేడియంలో జరుగుతుందని తెలిపారు. ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లా అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులను చేస్తామని చెప్పే మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు www.joinindianarmy.nic.in అప్‌లోడ్ చేసిన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

టెట్‌కు 340 మంది గైర్హాజరు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 340 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు డీఈవో శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్‌లో 1,410 మందికి గాను 1,172 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 782 మందికి గాను 680 మంది అభ్యర్థులు పరీక్ష రాసినట్లు చెప్పారు.

REAL ESTATE
మార్కెటింగ్ లీడర్లు కావలెను
నంద్యాల, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలలో పనిచేయుటకు అనుభవం కలిన లీడర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్ కలదు.
SREE SHUBHADA VENTURES (P) Ltd.
Nandyal. Cell: 80745 02249

చెత్త సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారి జి.భాస్కర్ ఆదేశించారు. ఆయన శనివారం తన కార్యాలయంలో డీపీఆర్సీ బాధ్యురాలు నూర్జహాన్, ఉద్యోగులతో సమావేశమయ్యారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని సంపద కేంద్రాలు పనిచేసేలా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. జిల్లాలో 484 పంచాయతీలకుగాను తొలిదశలో 135 చెత్త సంపద కేంద్రాలు పనిచేస్తున్నాయని, రెండో దశలో డిసెంబరు నాటికి మరో 160 అందుబాటులోకి తీసుకొస్తామని నూర్జహాన్ వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

AP ప్రభుత్వంచే ఆమోదం పొందిన ఇసుక లారీ / ట్రాక్టర్‌లకు GPS అమ్మేందుకు డీలర్లు కావలెను.
కంపెనీ వారి సంప్రదింపు నంబర్లు:
Volty IoT Solutions
8367307070
9666841234

BUSINESS OFFER

తక్కువ ఖర్చు పూర్తిక్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏకట్టడానికైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. లోన్ సౌకర్యం కలదు. తక్కువ ధరకు ప్లాట్స్ అమ్మబడును. కర్నూలు. సంప్ర: 98851 28777.

అద్భుతమైన అవకాశం. మీ ఇంటి వద్దే మీ కాలనీలోనే తేనె వ్యాపారం ప్రారంభించండి. మేం సంపూర్ణంగా సహకరిస్తాం. ✆ 90592 90938.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

REAL ESTATE

వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో ప్లాట్లు, భూములు, ఇండ్లు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించండి. J.Y.శాస్త్రి, సెల్: 96762 11033.

పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి దగ్గర శ్రీ విష్ణు నివాసం నందు. శ్రీ వారి సుదర్శనం నందు రెడీటూ ఆక్యూపై డూప్లెక్స్ ఇల్లు, కూసుపాటి నగర్, S.P.రెసిడెన్సీలో 2BHK ఫ్లాట్స్ కలవు. ✆ 91600 38988, 88866 62148.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

FLAT FOR SALE

2160 Sft. 3BHK East Face & North Face, 3Bedrooms, 2 Attached bath-rooms, Kitchen, Dinning Hall & Car Parking. Add: Near Sri Chakra Hospital, Kurnool. Ph: 98661 79867, 99121 09442.

వెంకటరమణ కాలనీ కేశవరెడ్డి స్కూల్ దగ్గర 2 బెడ్‌రూమ్ ప్లాటు,. ఆధునిక వసతులుతో అమ్మకం. Ph: 94404 68019.

HOUSE FOR SALE

North East Corner newly constructed, Triplex Villa 3000 Sft, 5 BHK House for Sale, Near Nandyal Checkpost. Cont: 94402 82771, 97037 41054.

కర్నూలు బుధవారపేట, గౌరిగోపాల్ వెనక G+1, 30x12 సైజు 2 BHK 36 L.K. తూర్పు ముఖం & గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర 17 1/2 x 36 సైజు 2 BHK, ఉత్తర ముఖం 38 L.K గల ఇండ్లు అమ్మబడును. ✆ 98857 92122.

కర్నూల్ గణేష్ నగర్‌లో తూర్పు ఫేస్ గల G+1 ఇల్లు అమ్మకానికి ఉంది. ధర 1.80 cr (nego). M: 9008531825

కర్నూలు A క్యాంపు, చాణిక్యాపురి కాలనీ నందు హార్ట్ & బ్రెయిన్ హాస్పిటల్‌కు దగ్గరలో తూర్పు ఫేస్‌తో 3 అంతస్తులు గల భవనము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 92469 21958, 99599 98980, 87123 57770.

LAND FOR SALE

డోన్‌కి 9 Km లో వెంకటాపురం గ్రామంలో 7 ఎకరాల రోడ్ బిట్ వ్యవసాయ భూమి కంపెనీలకు, ఫ్యాక్టరీలకు అనువైన పొలం ఎకరా 38 లక్షలకు అమ్మబడును. 9603997078.

PLOT FOR SALE

దసరా ఆఫర్. 2,50,000/- లకే 11 సెంట్లు (4.4 గుంటలు) 532 గ॥లు ప్రకాశం జిల్లా అద్దంకి దగ్గర 48 ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలతో ఫామ్‌ల్యాండ్ అమ్మకం. స్పాట్ Reg. ✆ 95234 56789.

ఫ్యూచర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి న్యూ వెంచర్ అక్షయ డ్రీమ్‌వ్యాలి, హుస్సేనాపురం ఊరు ఆనుకొని వివిధ వెంచర్ల మధ్యన తక్షణం ఇల్లు కట్టుకొనే అవకాశం కలదు. తక్కువ ధరకు ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 63002 65849.

కర్నూలు డోన్ రోడ్డు మయూరి గ్రీన్ ల్యాండ్స్ యందు గల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మబడును. సైజు 80x50 కొలతలు సంప్రదించండి. Cell: 79890 65095.

స్కందా హిల్స్ నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. ఆల్ ఇండియా రేడియో స్టేషన్ దగ్గర కోడుమూరు రోడ్డు, శాంతి నగర్ నందు ప్లాటు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 98490 34404.

ఆదోని RSA కాలనీలో లే అవుట్ C.Mallikarjuna స్కూల్ దగ్గరలో 6.7 సెంట్లు 65x45 సైజు గల ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 89194 79265, 94816 19065.

పుల్లారెడ్డి కాలేజ్ ఎదురు సందు రోడ్డు పసుపుల గ్రామ పరిధి రాయలసీమ యూనివర్సిటీ ప్రక్కన దిలీప్ నగర్ -2 లో 21 సెంట్లు స్థలము అమ్మకానికి కలదు. ఇతర వివరాలకు సంప్ర॥ 94400 47521.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2 PM to 5 PM & 5 PM - 9 PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

ORTHOPEDIC

డా॥ ఎస్.రవితేజ రెడ్డి, M.S., (Ortho) KMC Manipal ఎముకలు, నరములు, వెన్నుముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు, శిరీష పాలిక్లీనిక్, 3వ లైన్, NR పేట, కర్నూలు. Ph: 83412 98666.

PHYSICIAN

డా॥ కె.చంద్రమౌళి రెడ్డి, Gen., Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

డా॥జి.కుషల్ ప్రసాద్, M.D., Gen. ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, ప్లాట్ నెం: 25, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ప్రతి రోజు 9:30 నుండి 2 వరకు, సా॥ 6 నుండి 9 వరకు. ✆ 99669 25324.

TO LET

COMMERCIAL

గుత్తి హైవే రోడ్డుపై దూపాడు రైల్వేస్టేషన్ ప్రక్కన 60 వేల నుంచి 65 వేల చదరపు అడుగులలో గోడౌన్ నిర్మించి బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 98859 06662.

JOBS

Required Field Collection Executives and Team Leaders for Agency. Ph: 8977614886, 8297794444.

Urgent requirement for Sales Manager - Exp: 5 Years and Executives - Exp: 2 Years in Marketing and Sales to promote Educational products and services to schools. (preferably education). Contact: 91772 44424/ 95028 42233 hr@scolaire.in

Wanted Collection Executives Experienced & Non Experienced, Must with 2 References, Collection for Home, Business, Personal & Two Wheller Loans, GUNA ASSOCIATES. ✆ 91770 03387.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్స్-3, హెల్పర్స్-5. 30 సం॥లోపు. జీ: 18-25,000/- ట్రైనింగ్ / భోజనం/ వసతి-ఫ్రీ. ✆ 91771 77244.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

ఆత్మకూరు టౌన్‌లో నివాసి ప్రముఖ ఏజెన్సీ నందు మార్కెటింగ్ ఉద్యోగమునకు 25 సం॥ పైన గలవారు. సంప్ర: 94403 65999.

కర్నూలు నగరంలోని ప్రముఖ TVS షోరూం నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: SLN TVS షోరూం, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ✆ 99636 23821.

కర్నూలు నగరంలో హాస్పిటల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ANM/ GNM సిస్టర్స్ కావలెను. డా॥ పి.నాగశేషయ్య, శ్రీ విజయ దుర్గ హాస్పిటల్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 98480 24663.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ కావలెను. SREE HARSHA DEVELOPERS. సంప్ర॥ 95736 45629.

నంద్యాల ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, క్లీనింగ్ వర్కర్స్ కావలెను. ఆళ్ళగడ్డ ఆఫీస్‌లో పనిచేయుటకు క్లర్క్‌లు కావలెను. ✆ 94416 00688, 96189 19797.

బెంగుళూరులో వెజ్ & నాన్ వెజ్ వంటలు చేయుటకు అనుభవం గల ఒంటరి మగవారు కావలెను. జీతం రూ. 13 వేలు, భోజనం+ ఉండుటకు వసతి ఉచితం. ✆ 9740098047.

కర్నూలు నందు లాడ్జిలో పనిచేయుటకు రూమ్ సర్వీస్ కొరకు బాయ్స్ కావలెను. వయస్సు: 40 సం॥పై బడి, పని సమయం 24 గంటలు నెలకు 15 దినములు మాత్రమే భోజన వసతి కలదు. జీతం: 7,500/- సంప్ర॥ 98852 74001.

లాడ్జ్ నందు క్లీనింగ్ పనిచేయుటకు లేడీస్ కావలెను పని సమయం ఉ॥ 9 గం॥ నుండి సాయంత్రం 5 గంటల వరకు జీతం: 9,000/- మధ్యాహ్నం భోజన వసతి కలదు. సంప్ర॥ 95337 74001.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. మార్కెటింగ్ మేనేజర్ సంప్ర॥ G.స్వామి, Cell: 91549 19826.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

FACULTY/ TEACHERS

Wanted EM Lady Teachers for 1 to 5th Classes English, Hindi & Maths; 7 to 9 Maths, Adithya School, Kallur. ✆ 94901 30596, 08518-232596.

HOSPITALITY

Hotel Vijaya Residency Anakapalle requires experienced Operations Manager. Hotel experience compulsory. Contact: 7032661722

MEDICAL

N.R.పేట ఇన్‌కంట్యాక్స్ ఆఫీస్ ఎదురుగా పార్క్ స్ట్వేర్‌లో మంచి రన్నింగ్‌లో గల పాలీ క్లినిక్‌కు డాక్టర్లు కావలెను. ✆ 99630 39045.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ



మైనింగ్ భూముల పరిశీలన
బొయినపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని బొయినపల్లి గ్రామంలోని మైనింగ్ భూములను అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ కల్యాణి, మైనింగ్ డీడీ రవిచంద్ శనివారం పరిశీలించారు. సర్వే నంబర్ 29లోని నర్సింగ్ కాంతారెడ్డికి చెందిన మైనింగ్ భూముల్లోని తవ్వకాలను, రికార్డులను తనిఖీ చేశారు. అనుమతులు ఉన్న ప్రాంతాల్లోనే తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు.

మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం
ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గ పరిధిలో పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నేడు(ఆదివారం) విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఏడీఈ పురుషోత్తం శనివారం తెలిపారు. 132 కేవీ సబ్ స్టేషన్ నిర్వహణలో భాగంగా ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 8008573822

హొళగుంద, న్యూస్‌టుడే: సమస్య: హొళగుంద ఊరు వాకిలి ముందు చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉంటోంది. దుర్వాసతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - మల్లికార్జున, నెరణికి

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. - షఫీ, పంచాయతీ కార్యదర్శి నెరణికి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: సమస్య: ఆదోని పట్టణంలోని శంకర్‌నగర్‌లో మురుగు కాలువలపై కల్వర్టులు దెబ్బతిని రంధ్రాలు పడ్డాయి. దీంతో రాకపోకల సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్య పరిష్కరించాలి. - విజయ్, ఆదోని

సమాధానం: కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించి, పరిష్కరిస్తాం.
- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: సమస్య: పెద్దమ్మ దేవాలయం వీధిలో ఐదు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.
- శ్రీరాములు, మద్దికెర

సమాధానం: మద్దికెరలోని అన్ని వీధుల్లో సక్రమంగా నీరందేలా చూస్తాం. - మయాంక్, ఏఈ, మద్దికెర

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని గాంధీనగర్ కాలనీలోని వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభాలు, వీధి దీపాలులేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. - సుంకన్న, కాలనీ వాసి, పత్తికొండ పట్టణం

సమాధానం: కాలనీలో పర్యటించి, అవసరమున్నచోట విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసకుంటాం.
- నారాయణస్వామి, విద్యుత్తుశాఖ ఏఈ, పత్తికొండ

చిప్పగిరి, న్యూస్‌టుడే: సమస్య: చిప్పగిరిలోని భంభం స్వామి దర్గాకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. మరమ్మతు చేయాలి. - నాగరాజు, చిప్పగిరి

సమాధానం: పంచాయతీ సిబ్బందిని పంపించి రెండు రోజుల్లో వీధి దీపాలు వేయిస్తాం.
- దాసరి గోవిందరాజులు, సర్పంచి, చిప్పగిరి

మహిళలు అన్ని విధాలుగా ఎదగాలి
ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని విధాలుగా ఎదగాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు. ఆదోని మండలం పెద్దతుంబళంలో పల్లె పండగ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్థసారధి రూ.12 లక్షలతో చేపట్టిన సిమెంటు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కూరగాయలు విక్రయిస్తున్న జబుబులమ్మ అనే మహిళ ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించారు. రహదారిలో పండ్లు, కూరగాయలు విక్రయాలు చేస్తే కొంతమంది బెదిరిస్తున్నారని, పండ్లు ఉచితంగా తీసుకుపోతున్నారని చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి బ్యాంకు ద్వారా రుణం ఇప్పించి, దుకాణం ఏర్పాటుకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో తాగు నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచి బుచ్చన్న, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్రప్ప, నాయకులు పక్కీరప్ప, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారధి

సౌర విద్యుత్తును ప్రోత్సహిద్దాం
ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: దేశంలో సౌర విద్యుత్తు వినియోగానికి కేంద్రం ప్రభుత్వం రాయితీ అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోని, ప్రోత్సహిద్దామని ఎమ్మెల్యే డా.పార్థసారథి అన్నారు. స్థానిక కపర్తీ నగర్‌లో డా.విజయ్‌కుమార్ నివాసంపై ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్తు శాఖ ఈఈ రాజేష్, ఏడీఈ పురుషోత్తం, ఏఈ నాగరాజు, లోకేశ్, ఉలిగప్ప, చెన్నయ్య, గుత్తేదారుడు నాగరాజు పాల్గొన్నారు.

పొలాల్లో నీరు.. రైతు కంట కన్నీరు



ఆదోని మండలం చాగి గ్రామంలో పత్తిపంట

ఆదోని గ్రామీణం, ఆస్పరి, న్యూస్‌టుడే: అల్పపీడనం కారణంగా గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పంటలు దెబ్బతింటున్నాయి. పత్తి, ఉల్లి, కంది, వేరుసెనగ, మిరప సాగు చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పత్తి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొలంలో విరిగిన పత్తి రంగు మారుతుంది. మొక్కలకు ఉన్న పూత, పిందెలు రాలిపోతున్నాయి. జులైలో వర్షాలు లేక ఇబ్బందులు పడిన రైతులు ప్రస్తుతం వర్షాలు ఎక్కువై అల్లాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావంతో ఏటా అన్నదాత నష్టపోతునే ఉన్నారు.



నీట మునిగిన పత్తిపంట

చేతికి వచ్చిన పంట నీటిపాలు
ఆదోని డివిజన్‌లో చేతికి వచ్చిన పంటలు వర్షాలకు నీటి పాలవుతున్నాయి. పగిలిన పత్తిని విడిపించుకోవడానికి వర్షం రావడంతో మొక్కపై అలాగే ఉండిపోయి కారిపోతుంది. ప్రస్తుతం కూలీల కొరత వేధిస్తోంది. నానా తిప్పలు పడి తడిసిన పత్తిని విడిపించుకుంటే మార్కెట్‌లో ధర లేదు. కోసిన ఉల్లి దిగుబడులు వర్షానికి కుళ్లిపోతుండటంతో రైతులు వాటిని అలాగే వదిలేశారు.

ఆదోని నియోజకవర్గంలో పంటల సాగు

పంట	సాధారణసాగు (హెక్టార్లలో)	ప్రస్తుత సాగు (హెక్టార్లలో)
పత్తి	22,941	21,816
వేరుసెనగ	2,061	1839
మిరప	3,367	3645
పాడి	-	1039
ఆముదాలు	-	340
ఉల్లి	-	300

ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశాను.
-రామాంజినేయులు, చాగి



ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశాను. ఎకరాకు రూ.30 వేలు ఖర్చయ్యింది. ప్రస్తుతం చేతికి వచ్చిన పంటను విడిపించుకుందామంటే వర్షం కురుస్తుంది. కూలీలు దొరకడం లేదు. ఒక్కొక్కరికి రూ.300 ఇస్తామన్న రావడం లేదు.

తడిచిన పత్తి
- నాగిరెడ్డి, నారాయణపురం



మూడు ఎకరాల్లో పత్తి సాగు చేశాను. వర్షం కురుస్తున్నా కుటుంబ సభ్యులతో కలిసి పత్తిని విడిపించుకున్నాను. తడిసిన పత్తిని మార్కెట్‌కు తీసుకుపోతే ధర ఉండటం లేదు. దీంతో ఇంటి వద్ద ఆరబెట్టుకుంటున్నాను.

10 క్వింటాళ్ల పత్తి నష్టం - వడ్డే మహేశ్, కైరుప్పల
రెండున్నర ఎకరాల్లో పత్తి సాగు చేశాను. రూ.70 వేలు ఖర్చయ్యింది. పంట చేతికి వస్తున్న సమయంలో తుపాను కారణంగా పత్తి తడిసిపోయింది. వర్షం రాకుంటే మంచి దిగుబడి వచ్చేది. పంట పూర్తిగా దెబ్బతింది. దాదాపు 10 క్వింటాళ్ల వరకు పత్తి నష్టం జరిగింది.

ఉల్లి కన్నీరు తెప్పిస్తుంది - పెద్ది రామాంజనేయులు, చెన్నంపల్లి
రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశాను. రూ.1.80 లక్షలు ఖర్చయ్యింది. ఇటీవల కోత కోశాను. గ్రేడింగ్ చేసే సమయంలో వర్షం పడటంతో కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నాం. దెబ్బతిన్న ఉల్లి దిగుబడులను మార్కెట్‌కు తీసుకెళ్తే ధర ఉండదు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



సబ్ కలెక్టర్ భరద్వాజ్‌కు సమస్యలు విన్నవిస్తున్న రైతులు

దొడ్డనగేరి(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. ఆదోని మండలం దొడ్డనగేరి, వి.కొండాపురంలో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై రైతులు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరిచేయడానికి ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ విస్తీర్ణం, కొలతలు, సర్వే నంబరు, ఎల్‌పీ తప్పులు తదితర వాటిని పరిష్కరించుకోవడానికి వీలు ఉందన్నారు. గడువు లోగా సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దారు శివరాముడు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వేణు సూర్య, రీ సర్వే డీటీ పెద్దయ్య, సర్పంచి పార్వతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి
కంబాలపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించి, వసతులు కల్పించాలని డోన్ కోర్టు న్యాయమూర్తి తంగమణి పేర్కొన్నారు. కంబాలపాడు, ఎరుకలచెరువు గ్రామాల్లోని వసతి గృహాలను శనివారం ఆమె పరిశీలించారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వసతి గృహంలోని విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని డోన్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి తంగమణి అన్నారు. వెల్దుర్తిలోని బీసీ బాలికల వసతి గృహాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. వసతి గృహంలోని మౌలిక వసతులను వార్డెన్ శైలజను అడిగి తెలుసుకున్నారు.



వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి తంగమణి

22 నుంచి ఆధార్ శిబిరాలు
ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోనిలో వార్డు సచివాలయాల్లో ఈ నెల 22 నుంచి 25 వరకు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ కృష్ణ శనివారం తెలిపారు. 2016 కంటే ముందు నమోదైన వారు, బాల ఆధార్, సరైన పత్రాలు పొందుపర్చని వారు, అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

పత్తికొండలో 22న ఉద్యోగమేళా
పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.మాధురి శనివారం తెలిపారు. ఏడో తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాకు అర్హులన్నారు. విద్యార్హతను బట్టి వివిధ సంస్థలు నిరుద్యోగులను ఎంపిక చేసుకుంటారన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్ నేతృత్వంలో ఈ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామసభకు ఫిర్యాదుల వెల్లువ
రాతన(తుగ్గలి), న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు రైతులు నుంచి ఫిర్యాదుల వెల్లువ వస్తోంది. రాతన గ్రామంలో జరిగిన గ్రామ సభకు 158 ఫిర్యాదులు రైతులు నుంచి వచ్చినట్లు ఇన్‌ఛార్జి తహసీల్దార్ నాగరాజు శనివారం తెలిపారు. వాటిలో భూమి కొలతలు తక్కువగా ఉన్నాయని ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. భూమి వర్గీకరణ తప్పుగా ఆన్‌లైన్‌లో పడ్డాయని సమస్యలు పరిష్కరించాలని రైతులు అధికారులను కోరారు.



రాతన గ్రామ సభలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

చక్కరాళ్ల(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: భూసర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గ్రామ సభల్లో ప్రజల నుంచి అధిక స్థాయిలో వినతులు అందుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో హడావుడిగా చేపట్టిన భూ రీ సర్వేలో తలెత్తిన వివాదాల పరిష్కారం అధికారులకు తలనొప్పిగా మారింది. మండల పరిధిలోని చక్కరాళ్లలో శనివారం చేపట్టిన గ్రామ సభలో 130కి పైగా వినతులు అందాయంటే సర్వే ఎంత లోపభూయిష్టంగా జరిగిందో అర్థమవుతుంది. ఫిర్యాదుల్లో అత్యధికంగా భూ విస్తీర్ణంలో వచ్చిన తేడాలపైనే రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. వందలాది మంది ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ సచివాలయం వద్ద అభ్యంతరాలపై వినతులు అందజేసేందుకు పడిగాపులు కాశారు.



రైతుల దస్త్రాలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

అడుగడుగునా గుంతలు
ఆస్పరి నుంచి ఆలూరుకు వెళ్లే రహదారి అడుగడునా గుంతలతో దర్శనమిస్తుంది. దీంతో వాహదారులకు నరకప్రాయంగా మారింది. ఆస్పరి నుంచి ఆలూరు వరకు 22 కి.మీ. ఉంది. చిన్నహోతూరు నుంచి ఆలూరు వరకు రహదారిపై పెద్ద గుంతులు ఏర్పడి వర్షం నీరు నిలిచి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ దారిపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతాయి. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఆస్పరి



కుంగిన దారి



దేవనకొండ మండలం కరివేముల సమీపంలో కర్నూలు-బళ్లారి రహదారి పక్కన నుంచి హంద్రీనీవా కాలువ వెళ్తుంది. గత ప్రభుత్వం కాలువ నిర్మాణ పనులకు ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడంతో రైతులు సొంత ఖర్చులతో రహదారి మధ్యలో చిన్నపాటి పైపును ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం రహదారి పక్కన మట్టి కుంగి గుంత ఏర్పడింది. అక్కడ రోడ్డుపై ఎర్రటి వస్త్రాన్ని ఓ కర్రకు తగిలించారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రోజూ వందల వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటాయి. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ ప్రాంతంలో చిన్నపాటి వంతెన ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, దేవనకొండ

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి
ఆదోని విద్య, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణ (హ్యూమన్ ట్రాఫికింగ్)పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని డీఎస్పీ సోమన్న, ఎమ్మెల్సీ డాక్టరు మధుసుదన్ సూచించారు. దిల్లీకి చెందిన ది మ్యూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై శనివారం అవగాహన కార్యక్రమం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఫెయిత్ హోమ్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ప్రతిరోజూ 8 మంది అపహరణకు గురవుతున్నారని. . వారిలో అమ్మాయిలు, మహిళల సంఖ్య అధికంగా ఉందన్నారు. విద్యార్థులు జాగ్రత్తగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఎమ్మిగనూరు కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఫెయిత్ హోమ్ డాక్టరు డేనియల్ ప్రేమ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి, కళాశాల అధ్యాపకులు జోనాథన్, ఉమాదేవి, వెంకట్రామిరెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సోమన్న

రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపిక
ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని నేషనల్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ హారిక అండర్-14 వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, డైరెక్టరు విజయ్‌కుమార్, హెచ్‌ఎం సత్యశ్రీ తెలిపారు. కర్నూలు నగరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వరంలో జరిగిన వాలీబాల్ ఎంపిక పోటీల్లో విద్యార్థినీ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

పగిడిరాయి(తుగ్గలి), న్యూస్‌టుడే: పగిడిరాయి ఉన్నత పాఠశాల విద్యార్థి హరీష్ అండర్614 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాడు వేణు శనివారం తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు హిందూపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన క్రీడాకారుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిడ్డమ్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ గుండమయ్య అభినందించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ప్రజారోగ్య పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పురపాలక కమిషనర్ కృష్ణ హెచ్చరించారు. పట్టణంలోని ఇందిరానగర్, ఎస్కేడీ కాలనీ, శంకర్‌నగర్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను శనివారం పర్యవేక్షించారు. సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.

ఇష్టారాజ్యంగా వాహనాలు నడపొద్దు
ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను ఇష్టారాజ్యంగా నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆలూరు సీఐ శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు. ఆలూరు అంబేడ్కర్ కూడలిలో శనివారం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు చంద్రన్న మదర్సా
ఆదోనిగ్రామీణం, న్యూస్‌టుడే:రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం చంద్రన్న మదర్సా నవీనా విద్యా పథకం అమలులోకి తీసుకురావడం హర్షనీయమని తెదేపా రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి గడ్డా ఫకృద్దీన్ శనివారం పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులకు మేలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

మద్యం దుకాణాన్ని మార్చాలని వినతి
ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వేరే చోటకు మార్చాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

యురేనియం తవ్వకాలు అడ్డుకుంటాం
కప్పట్రాళ్ల (దేవనకొండ), న్యూస్‌టుడే: కప్పట్రాళ్ల పరిసర ప్రాంతాల్లోని రక్షిత అడవుల్లో యురేనియం తవ్వకాలను అడ్డుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ అన్నారు. కప్పట్రాళ్ల గ్రామంలో శనివారం సీపీఎం బృందం పర్యటించింది. గ్రామంలో ప్రభుత్వ, రక్షిత అడవులను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ యురేనియం తవ్వకాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు రాధాకృష్ణ, నారాయణ, వీరశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్



వైకుంఠ సమారాధన
చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించిన శ్రీ పి.పెద్దరామప్ప గారి మరణం మాకు తీరని లోటు... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ పి.పెద్దరామప్ప గారు
ల్యాండ్ లార్డ్
రాతన గ్రామం, తుగ్గలి మండలం
మరణం: 10-10-2024
భార్య: శ్రీమతి పి.రత్నమ్మ
కుమారులు - కోడళ్లు
పి.సుధాకర్ చౌదరి - పి.సుశీలమ్మ
పి.మనోహర్ చౌదరి - పి.మీనాక్షి
Ex.సర్పంచ్
కుమార్తెలు - అల్లుళ్లు
మనవళ్లు, మనవరాళ్లు మరియు కుటుంబ సభ్యులు
గమనిక: వైకుంఠ సమారాధన తేది:20-10-2024 ఆదివారం మా స్వగ్రామం రాతన గ్రామం, తుగ్గలి మండలం నందు ఉ॥ 11.00 గం॥లకు జరుగును.

అధికారుల నిర్లక్ష్యం..
☛ పాత భవనాలపైనే అదనపు తరగతి గదుల నిర్మాణాలు

విద్యార్థులకు శాపం
ప్రజా ధనం వృథా



నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల భవనంపై చేపట్టిన తరగతి గదుల నిర్మాణాలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాల మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా నాడు నేడు పథకం పనులు చేపట్టింది. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలల్లో రూ.కోట్లు నిధులు వెచ్చించి చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. ఫలితంగా రెండు పాఠశాలల్లో విద్యార్థులకు తరగతి గదుల కష్టాలు తప్పడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలోనే ఆగిపోయిన నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో దాదాపు 1,800 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకం కింద దాదాపు రూ.2.20 కోట్ల వ్యయంతో 20 అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. చివరకు 14 అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ఆదోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో 2,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాడు నేడు కింద రూ.1.90 కోట్లతో 16 అదనపు గదుల నిర్మాణాలు చేపట్టారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంపై అంతస్తులో 14 అదనపు తరగతి గదులు, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల పక్కన నాలుగు, భవనం పై అంతస్తులో 12 గదుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లెంటల్ దశకు చేరుకున్న గదులపై స్లాబ్ వేస్తే పాత భవనం తట్టుకోవడం కష్టమని కొందరు పేర్కొనడంతో పనులను నిలిపేశారు. ఇంజినీరింగ్ నిపుణులను పిలిపించి నిర్మాణాలను చూపించగా.. పాత భవనంపై చేపట్టిన నిర్మాణాలపై స్లాబ్ వేస్తే ప్రమాదమని తేల్చి చెప్పారు. స్లాబ్‌కు బదులుగా రేకుల షెడ్డు వేస్తే బాగుంటుందని సలహాలు ఇచ్చారు. ఫలితంగా నిర్మాణాలు ఏడాదిగా మధ్యలోనే ఆగిపోయాయి.



మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో మధ్యలోనే ఆగిపోయిన నిర్మాణాలు

వేదిస్తున్న తరగతి గదుల కొరత
ప్రస్తుతం కొన్ని తరగతి గదుల్లో విద్యార్థులు ఇరుకుగా కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణాలు పూర్తైతే విద్యార్థులకు ఇబ్బంది ఉండదు. దీంతో పాటు కంప్యూటర్ ల్యాబ్, లైబ్రెరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు అవుతాయి.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..
రెండు పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణాల సమస్యను పరిష్కరించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు చెబుతున్నారు. అధికారులు ముందుగానే పాత భవనాల నాణ్యతను పరిశీలించి ఉంటే ఈ సమస్య ఉత్పన్నమయ్యేది కాదు. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణం రూ.కోట్లు ప్రజాధనం వృథా అయ్యింది.

16,000 ఉద్యోగాలు
35-MNC కంపెనీలు
Dr. Jyothirmayi Degree College
Behind A.P.H.B Colony, Ramjala Road,
Adoni - 518302, Kurnool Dist, A.P.
MEGA JOB MELA
by 9HR Date: 21-10-2024 (Mon) Time: 9 AM to 3 PM
అందరికి ఉద్యోగ అవకాశాలు - 2024
ఉద్యోగం = Manufacturing Companiesలో వివిధ ఉద్యోగాలు
విద్యార్హత = 10th-Class / inter / Degree / PG / MBA / MSC Diploma / ITI / B.Tech / M.Tech / MCom /MA
వయస్సు = 18 - 30 Years   నెలకు జీతం = Depends on qualification
ఉద్యోగ-స్థలము = 1. SRICITY, Tirupati -&- Renigunta 2. Bangalore -&- Kolar Dist. 3. Chennai (TN)
Hero, SHRIRAM Life Insurance, Aachi, Dixon, paytm, HATSUN, NEOLINK, DAIKIN, unicharm, BHARAT FIH, Spandana Sphoorty Financial Limited, coll-man, Panasonic, Dixon, wistron, BLUE STAR, FOXLINK, 9HR, VOLTAS, FOXCONN
Contact No.: 9866278735, 9100487482, 9492901222



ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

తోటి వైద్యునికి రూ.90 వేలు సాయం


నగదు అందజేస్తున్న వైద్యుల సంఘం నాయకులు

గూడూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామీణ ప్రైవేటు వైద్యుడు దస్తగిరికి తోటి వైద్యులు ఆర్థిక సాయమందించారు. ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నెకు చెందిన దస్తగిరి కొన్నేళ్లుగా పెంచికలపాడులో ఉంటూ పని చేస్తున్నారు. ఇటీవల పక్షవాతానికి గురై మంచానికే పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు రూ.90 వేలు శనివారం ఆయనకు అందజేశారు. నాగలాపురం వెంకటేశ్, ఉల్చాల విజయ్, నరసింహులు, రామకృష్ణారెడ్డి, వెంకట్, వడ్డె ఈరన్న పాల్గొన్నారు.

ఎంఈవో-2గా బాధ్యతల స్వీకరణ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల విద్యాధికారి-2గా తైమూర్ బాషా శనివారం మండల విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు తీసుకున్నారు. కోడుమూరు జీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తున్న ఆయన పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించినట్లు ఎంఈవో-1 వసంతలక్ష్మి చెప్పారు. ఇక్కడ ఎంఈవో-2గా పని చేస్తున్న శరభయ్య పదవీ విరమణ పొందారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) మంత్రాలయం : 98859 97892 గోనెగండ్ల : 80085 73827

ఎమ్మిగనూరు: సమస్య: పట్టణంలోని పార్కు రోడ్డులో తాగునీటి పైపులైన్ లీకేజీ అయి నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేపట్టండి - **రాఘవేంద్ర**

సమాధానం: పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం.
- **శరత్, ఏఈ**

సమస్య: సున్నంబట్టీ వీధిలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. చెత్తాచెదారం నిండి దుర్వాసన వస్తోంది. - **లక్ష్మన్న**

సమాధానం: కాల్వలను శుభ్రం చేయిస్తాం.
- **శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

హోటల్‌కు రూ.10 వేల జరిమానా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆహార పదార్థాలను ప్లాస్టిక్‌లో ప్యాకింగ్ చేయడంపై పురపాలక కమిషనర్ గంగిరెడ్డి ఆగ్రహించారు. శనివారం పట్టణంలోని అమరావతి హోటల్‌లో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ విక్రయాలపై తనిఖీలు చేసి మాట్లాడారు. వంట గదిలో శుభ్రతపై అసహనం


హోటల్‌ను తనిఖీ చేస్తున్న పురపాలక కమిషనర్ గంగిరెడ్డి

వ్యక్తం చేశారు. కార్మికులు ప్రత్యేక దుస్తులు, చేతులకు గ్లౌజులు లేకుండా పని చేయడం మంచిది కాదన్నారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లతో సరఫరా చేయడంపై రూ.10 వేలు జరిమానా విధించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లోపం.. శుభ్రత శూన్యం

☛ మాంసం విక్రయాలపై తనిఖీలు కరవు

గూడూరు, న్యూస్‌టుడే: పొట్టేళ్లు, మేకలు, కోళ్ల వధపై నగర పంచాయతీ, పశువైద్య శాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం. దీంతో వ్యాపారులు ఎలాంటి పరీక్షలు లేకుండానే వ్యాధుల బారినపడిన జీవాల మాంసాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో పొట్టేలు, మేక మాంసం కిలో రూ.800 వరకు పలుకుతోంది. కోడి మాంసం కిలో రూ.200 విక్రయిస్తున్నారు. ఇంత సొమ్ము చెల్లించి కొనుగోలు చేస్తున్నప్పటికీ శుభ్రమైన, నాణ్యమైన మాంసం లభించడం లేదు. అధికారులు తనిఖీలు చేపట్టాలని మాంసం ప్రియులు కోరుతున్నారు.

నిబంధనల మేరకు మాంసం విక్రయ దుకాణాలకు అనుమతులు తీసుకోవాలి. విక్రేతలు కమేళాలో పశు వైద్యాధికారితో పరీక్షలు చేయించి ఆయన ధ్రువీకరించిన పొట్టేలు, మేకలు, కోళ్లను వధించాలి. అక్కడే శుభ్రం చేసి దుకాణాల్లో అమ్మాలి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాటు పరీక్షలు నిర్వహించే వైద్యులు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడే అమ్మకాలు చేపడుతున్నారు. వ్యాధులతో చనిపోతున్న వాటిని కోస్తూ విక్రయిస్తున్నారు.


గూడూరులో మాంసం విక్రయ దుకాణాలు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

మాంసం విక్రయదారులు దుకాణాల్లో పరిశుభ్రత పాటించేలా, వ్యర్థాలను రోడ్ల పక్కన వేయకుండా చర్యలు తీసుకుంటాం. మృతి చెందిన జీవాలు, కోళ్ల మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు గుర్తిస్తే ఫిర్యాదు చేయాలి. ప్రజారోగ్యం దృష్ట్యా ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపడతాం.

– నాగరాజు, కమిషనర్, గూడూరు

పన్ను వసూలు చేస్తూ...

గూడూరు నగర పంచాయతీలో సోమ, శనివారాల్లో తప్ప ఐదు రోజులు మాంసం విక్రయాలు జోరుగా సాగుతాయి. ఇక్కడ సుమారు 60 మంది వ్యాపారులున్నారు. రోజుకు 60 జీవాలు, 600 కోళ్ల మాంసం అమ్ముతుంటారు. ఆది, మంగళవారాల్లో 80 నుంచి 100 జీవాలు, 1,000 కోళ్ల వరకు విక్రయిస్తుంటారు. నగర పంచాయతీలో పన్ను వసూళ్లకు వేలం నిర్వహించారు. వేలం దక్కించుకున్నవారు దుకాణానికి మొద్దు చీటీ రూ.60, జీవాలకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారు. కానీ కమేళా నిర్వహణను పట్టించుకోవడం లేదు.

వసతుల కల్పన మరిచి

నీరు, విద్యుత్తు వసతులు కల్పించాలని అధికారులు, వేలం నిర్వాహకులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. నెల రోజుల కిందట వ్యాపారులే చందాలు వేసుకుని రూ.20 వేలతో బోరును బాగు చేయించుకున్నారు. ప్రస్తుతం మళ్లీ బోరు చెడిపోవడంతో ఇంటి నుంచి బిందెలతో నీటిని తెచ్చుకుంటూ వాడుకుంటున్నామని చెబుతున్నారు.

శ్రీమఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ పాటిల్ శనివారం రాత్రి మంత్రాలయం వచ్చారు. శ్రీమఠం చేరుకున్న వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. అలాగే కన్నడ సినీ నటుడు కార్తీక్ మిత్రులతో కలిసి మంత్రాలయం వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు వారిని ఆశీర్వదించారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పది, ఇంటర్‌లో 90 శాతం మార్కులు సాధించిన వీరశైవ లింగాయత్‌కు చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని, అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సంఘం అధ్యక్షుడు వజ్రగిరి రాచోటప్ప కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ప్రతిభా పురస్కారాలకు ఎమ్మిగనూరు పట్టణం, గ్రామీణం, నందవరం, గోనెగండ్ల, మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు మండలాల విద్యార్థులు ఉండాలన్నారు. ఈ నెల 31లోపు ట్యాంకుబండ్ రోడ్డులోని శారద ఎలక్ట్రానిక్స్‌లోని అందజేయాలన్నారు.

ఇసుక లేక.. స్టోన్‌డస్ట్ వాడుక



నాడు-నేడు కింద చేపట్టిన భవన నిర్మాణాలకు ఇసుక కొరత తీవ్రంగా వేధిస్తోంది. నాలుగు నెలలుగా ఇసుక లభ్యం కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 3,700 మంది విద్యార్థులు ఉండటంతో తరగతి గదుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో నాడు-నేడు కింద 20 గదులు నిర్మించేందుకు రూ.2.40 కోట్లు మంజూరు చేశారు. వీటిలో ప్రస్తుతం 8 గదులను టాప్ వేసి వదిలేశారు. అయితే బండపరుపు, గోడలు, ఇతర పనుల కోసం ఇసుక లేకపోవడంతో స్టోన్ డస్ట్ కలిపి పనులు చేస్తున్నారు. స్టోన్ డస్ట్ మూడు యూనిట్లు రూ.15 వేలు కావడంతో ఇబ్బందిపడుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక కొరత తీర్చాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు**

వంతెన శిథిలం.. ప్రయాణం అభద్రం



గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో వక్కెర వాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. ఈ వంతెనపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. కొద్ది రోజుల కిందట కురిసిన వర్షాలకు వంతెన పై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. రహదారి దెబ్బతినడంతోపాటు వంతెన నిర్మించి చాలా ఏళ్లు కావడంతో శిథిలమైంది. దీంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం**

అడుగే వేయలేం.. వాహనాలెలా వెళ్లేది?



గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె క్రాస్ రోడ్డు-కప్పట్రాళ్ల రహదారి 14 కి.మీ. ఉంటుంది. ఈ దారి పత్తికొండ-బళ్లారి రహదారికి అనుసంధానంగా ఉంది. ఈ మార్గంలో ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తాయి. దీంతో గోనెగండ్ల, దేవనకొండ మండలాల్లోని 12 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వంలో అప్పటి పత్తికొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి ఈ రోడ్డును నిర్మించారు. 15 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు నిలిచి దారంతా బురదమయంగా తయారవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గోనెగండ్ల**

మద్యం దుకాణం తొలగించాలి

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో వ్యాపార సముదాయాల మధ్యలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని వ్యాపారులు కోరారు. శనివారం వారు నగర పంచాయతీ ఛైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ అస్లాం, కమిషనర్ నాగరాజుకు వినతిపత్రాలు


వినతిపత్రం ఇస్తున్న వ్యాపారులు

అందజేసి మాట్లాడారు. పాత బస్టాండు నుంచి సంజీవయ్య నగర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వివిధ రకాల వ్యాపార దుకాణాలున్నాయని, వాటి మధ్యలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం మార్చాలన్నారు. 2019లో ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయగా అప్పటి సీఐకి ఫిర్యాదు చేయగా దాన్ని మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, జగదీశ్, తిప్పన్న, మాధవస్వామి, విరూపాక్షయ్య, ఇబ్రహీం, మిన్నెల్లా, కురువ శ్రీను, హోటల్ నరేంద్ర పాల్గొన్నారు.

కలల సాకారానికి సాధన చేయాలి: డీఎస్పీ


మాట్లాడుతున్న ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి విద్యార్థి కలలు కనండి.. వాటిని సాకారం చేసుకునేందుకు ఇష్టంగా సాధన చేయాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. శనివారం గోనెగండ్ల ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. మూఢ నమ్మకాలు, చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు. మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల సీఐ గంగాధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పదిహేను రోజుల్లో పరిష్కారం

జూలకల్లు (గూడూరు), న్యూస్‌టుడే: రైతులు ఇచ్చిన అర్జీలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని తహసీల్దార్ కె.రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని జూలకల్లులో రీసర్వే డీటీ లోకేశ్వరరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 14 మంది రైతులు అర్జీలు పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బాలునాయక్, వీఆర్వో జాకీర్, గ్రామ సర్వేయర్ శ్రీకాంత్, తెదేపా నాయకులు కాంతారెడ్డి పాల్గొన్నారు.

33 ఫిర్యాదుల స్వీకరణ

మంత్రాలయం, న్యూస్‌టుడే: గ్రామ సభలో రైతుల నుంచి 33 ఫిర్యాదులు స్వీకరించినట్లు తహసీల్దార్ రవి తెలిపారు. శనివారం మండలంలోని కగ్గల్లు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జాయింట్ ఎల్పీఎం 8, విస్తీర్ణంలో లోపాలపై 18, ఆధార్‌లో పొరపాట్లు 7 కలిపి 33 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూసర్వే డీటీ సరస్వతి, సర్వేయర్ అశోక్, ఆర్ఐ ఆదాము పాల్గొన్నారు.

రీసర్వేలో తప్పులుంటే సరిచేస్తాం


అధికారులకు అర్జీలు అందజేస్తున్న రైతులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రీసర్వేలో తప్పులుంటే రైతులకు న్యాయం చేస్తామని డీఐవోఎస్ సుబ్బారెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్‌నాయక్ తెలిపారు. వర్కూరులో శనివారం గ్రామ సభ నిర్వహించారు. రీసర్వే తర్వాత పాసుపుస్తకాలు ఇవ్వలేదని 7, ఎల్‌పీఎం మ్యాపింగ్‌లో దోషాలపై 5, అంతర్జాల నమోదులో సమస్యలపై 12, సంయుక్త ఎల్‌పీఎంలకు 16, పొలం విస్తీర్ణంలో కొలతలపై 58 వినతులు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

'తెదేపా నేతపై బురద చల్లితే సహించం'

సి.బెళగల్, న్యూస్‌టుడే: తెదేపా నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డిపై బురద చల్లాలని ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెదేపా నాయకుడు, సి.బెళగల్ జడ్పీటీసీ మాజీ సభ్యుడు చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలను లీజుకు తీసుకోవడమే కాకుండా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తూ తెదేపా నాయకున్ని అని చెప్పడం మానుకోవాలన్నారు. పార్టీలో ఉంటూ చెడ్డ పేరు తెస్తే సహించమన్నారు.

గ్రామాభివృద్ధి దిశగా పల్లె పండగ


భూమిపూజ చేస్తున్న తెదేపా నాయకులు, అధికారులు

కౌతాళం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి దిశగా పల్లె పండగ నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు ఉలిగయ్య అన్నారు. శనివారం మండలంలోని వల్లూరు, ఉప్పరహాల్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఆదిమల్లిగౌడ్, సురేశ్‌నాయుడు, సతీశ్‌నాయుడు, టిప్పుసుల్తాన్, వెంకటపతిరాజు, ఎంపీడీవో సుబ్బరాజు, ఏఈఏ మదన్ శంకర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే ధ్యేయమని ఏపీవో రామన్న అన్నారు. మండలంలోని గుండ్రేవుల, కొండాపురం, ఈర్లదిన్నె గ్రామాల్లో శనివారం పల్లె పండగ సందర్భంగా ఆయా సర్పంచులు మాధవి, రత్నమ్మ పెద్దక్క అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. కొండాపురం బీసీ కాలనీలో సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈర్లదిన్నె, గుండ్రేవుల గ్రామాల్లో జామ మొక్కలు నాటారు. ఈసీ రంగస్వామి, పంచాయతీ కార్యదర్శులు, తెదేపా నాయకులు శంకరమూర్తి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో సీసీ దారులు

మునగాల (గూడూరు), న్యూస్‌టుడే: మండలంలోని మునగాల, మల్లాపురం గ్రామాల్లో రూ.30 లక్షలతో సీసీ దారులు నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో శివనాగ్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయా గ్రామాల్లో పల్లె పండగలో భాగంగా అభివృద్ధి పనులకు భూమిపూజలు చేశారు. పాతికేళ్లుగా మట్టి దారులతో ఇబ్బందులు పడ్డామని, వైకాపా ప్రభుత్వ పాలనలో పలుమార్లు విన్నవించినా కనీసం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

సి.బెళగల్‌లో..

సి.బెళగల్, న్యూస్‌టుడే: భూముల రీసర్వేలోని సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఎం.సోమాపురం, తిమ్మందొడ్డి గ్రామ సచివాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. 12 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ పురుషోత్తం, వీఆర్వోలు రఫీ, శేఖర్, రమణ పాల్గొన్నారు.

త్వరలోనే భూసమస్యలు పరిష్కారం

కోసిగి, న్యూస్‌టుడే: గ్రామసభలో రైతులు అందజేసిన భూసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తహసీల్దార్ నిత్యానందరాజ్ అన్నారు. కోసిగి మండలంలోని మూగలదొడ్డి గ్రామంలో శనివారం ఆయన డీటీ రుద్రగౌడ్‌తో కలిసి గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. పాస్‌పుస్తకాల్లో పేర్ల మార్పు, సంయుక్త ఎల్‌పీఎం నంబర్లు విభజించాలని, ఆధార్ లింక్ కాలేదని రైతులు అర్జీలు ఇచ్చారు.

బసలదొడ్డిలో..

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని బసలదొడ్డి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు భూరీసర్వే గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. సుమారు 41 మంది అర్జీలు సమర్పించినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధే తెదేపా లక్ష్యం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: అభివృద్ధే తెదేపా లక్ష్యమని ఆ పార్టీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, బసలదొడ్డి ఈరన్న పేర్కొన్నారు. పల్లె పండగలో భాగంగా శనివారం మండలంలోని గవిగట్టు, పీలకలబెట్ట, బాపులదొడ్డి, హులికన్వి గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ ఖాదర్‌బాషా, నాయకులు బసలదొడ్డి ఈరన్న, బసయ్య, నర్సిరెడ్డి, సత్యన్న పాల్గొన్నారు.

పిడుగుపడి మహిళా రైతు మృతి


మంజుల (పాత చిత్రం)

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పిడుగుపడి అనుగొండ గ్రామానికి చెందిన మహిళా రైతు మంజుల (32) మృతి చెందారు. పొలం పనులు చేస్తుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానుకింద బాలమద్దిలేటి, ఆయన భార్య మంజుల వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కుటుంబ సభ్యులకు చెందిన పొగాకు పొలంలో కలుపు తీసేందుకు మంజుల, కూతురు వెళ్లారు. పని చేస్తుండగా మంజులపై పిడుగు పడింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు.

సీనియర్ మేటీపై చర్యలు తీసుకోవాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దమర్రివీడు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేటీ గజేంద్ర అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్ము కాజేశాడని ఆ గ్రామ తెదేపా నాయకులు ప్రభుదాస్, నాగరాజు ఆరోపించారు. శనివారం గోనెగండ్లలో ఎంపీడీవో మణిమంజరికి వారు ఫిర్యాదు చేశారు.

అనుమతులున్న మందులే అమ్మాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులున్న పురుగు మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని ఏవో రవిప్రకాశ్ సూచించారు. రైతు సేవా కేంద్రంలో శనివారం ఎరువుల, పురుగు మందుల డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం శివసాయి ఎరువుల దుకాణంలో తనిఖీలు చేసి దస్త్రాలు, నిల్వలను పరిశీలించారు.

మూఢనమ్మకాలపై అవగాహన

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలను విడనాడాలని కోడుమూరు సీఐ ఎండీ తబ్రేజ్ అన్నారు. మండలంలోని పోలకల్ గ్రామంలో శనివారం రాత్రి సోమేశ్వరస్వామి ఆలయం సన్నిధిలో జన విజ్ఞాన వేదికవారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యాక్షుడు బాషా, ఎస్సై తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

సుంకేసులకు పెరిగిన ఇన్‌ఫ్లో

గూడూరు, న్యూస్‌టుడే: సుంకేసుల జలాశయానికి వరద నీటి ప్రవాహం పెరిగింది. శనివారం నాటికి ఎగువ నుంచి 74,370 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నట్లు జలాశయ ఇంజినీర్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నది దిగువకు 17 గేట్లు ఎత్తి 74,209 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు.

గూడూరులో స్వచ్ఛత ఫ్రీడం రన్

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛత ఫ్రీడం రన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్ఏ శిక్షకుడు రవి హాజరై విద్యార్థులకు ఆటల్లో మెలకువలు నేర్పించారు. ఆరోగ్యంగా ఉండేలా క్రీడలు నిర్వహించాలని 2019లో ఆగస్టు 29న ప్రధానమంత్రి మోదీ ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామం, ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని సందేహాలుంటే తమను సంప్రదించాలన్నారు.


మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడలో శనివారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కలిశారు. ప్రధానంగా ఎమ్మిగనూరులోని ఎక్సైజ్ కార్యాలయంలో పరిస్థితి, సిబ్బంది ఇతర వాటిపై మంత్రికి వివరించారు. గోనెగండ్ల మండలంలో మద్యం విక్రయాలు, అరాచక శక్తులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

సూగూరు కాల్వలో పూడికతీత

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామం వద్ద సూగూరు కాల్వలో పేరుకుపోయిన పూడికను శనివారం అధికారులు జేసీబీతో తొలగించారు. కాల్వలో పూడిక నిండటంతో దిగువన 1, 2, 3, 7 ఆర్ కాల్వలకు నీటి ప్రవాహం సాగక పంటలు ఎండిపోయే పరిస్థితి ఎదురైందని లస్కర్ గులాం తెలిపారు. ఈ కాల్వల కింద పత్తి, మిరప పంటలు సాగు చేసిన కంబళదిన్నె, మాలపల్లి తదితర రైతులు విజ్ఞప్తి మేరకు పూడికతీత పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీలను అభివృద్ధి చేయాలి


ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఎంపీడీవో రాణెమ్మ

సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామ పరిపాలన విధానంపై ఇచ్చిన శిక్షణతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. శనివారం సి.బెళగల్‌లో ఈవోఆర్డీ ఈశ్వరయ్య అధ్యక్షతన పంచాయతీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వీధి దీపాల ఏర్పాటు, ఇంటి స్థలాల లేఅవుట్ల ద్వారా ఆదాయం పొందడం, తాగునీటి సరఫరాపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయతీల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వర్కూరు, గోరంట్ల గ్రామాల్లో పల్లె పండగ నిర్వహించారు. వర్కూరులో రూ.7.05 లక్షలతో, గోరంట్లలో రూ.27 లక్షలతో సీసీ రహదారులు, కాల్వల నిర్మానాలకు సర్పంచులు లక్ష్మీదేవి, బాలకృష్ణ, ఎంపీడీవో రాముడు, పీఆర్ డీఈఈ కర్రెన్న, తెదేపా నాయకులు భూమి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ గంగరాజు, ఏపీవో మోదీన్ బాషా, నాయకులు దస్తగిరి, రాముడు, మధు, తిరుమలనాయుడు పాల్గొన్నారు.

పోలీసుల బదిలీలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయం, మాధవరం పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు బదిలీ అయినట్లు శనివారం సీఐ రామాంజులు తెలిపారు. మంత్రాలయం ఒక మహిళతో కలిపి ఆరుగురు పోలీసులు, ఒక హెడ్ కానిస్టేబుల్, మాధవరం నుంచి ఒక ఏఎస్సై, ఒక హెడ్ కానిస్టేబుల్ బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని షరాఫ్‌బజారులోని వీరశైవ లింగాయత్ కల్యాణ మంటపంలో ఆదివారం పేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటరాజ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన క్లబ్ సభ్యులతో కలిసి కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. డాక్టర్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మాచాని శివకుమార్, సుధాకర్‌రావు, షఫీయుల్లా, బీరప్ప, మాచాని వెంకటేశ్ పాల్గొన్నారు.

5.18 లక్షల బస్తాలు.. ఆదాయం రూ.3.18 కోట్లు

☛ రికార్డు స్థాయిలో వేరుసెనగ దిగుబడులు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌కు ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో వేరుసెనగ దిగుబడులు వచ్చాయి. ఈసారి ధరతోపాటు దిగుబడులు ఆశాజనకంగా రావడంతో సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చింది. మార్కెట్‌కు ఆదాయం రూ. కోట్లలో వచ్చింది. ఈ ఏడాది మార్కెట్‌కు నిర్దేశించిన ఆదాయంకంటే పెరిగే అవకాశముంది.


వేరుసెనగ దిగుబడులు తూకం వేస్తున్న కూలీలు

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేరుగాంచింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు 18 వరకు మార్కెట్‌కు రైతులు మొత్తం 6 లక్షల బస్తాలు అమ్మకానికి తెచ్చారు. ఇందులో 5.18 లక్షల బస్తాలు వేరుసెనగ తేవడం విశేషం. వేరుసెనగ క్వింటా గరిష్ఠంగా రూ.7,800కుపైగా పలికింది. కొద్ది రోజులుగా ధర తగ్గింది. ఉల్లికి మూడేళ్లకుపైగా ధర లేక గిట్టుబాటు కాక నీటి వసతి ఉన్న రైతులు అధికంగా వేరుసెనగ సాగుకు మళ్లారు. హైబ్రిడ్ రకాలతో ఎకరానికి 25 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు చేతికందాయి. వర్షాధారంగా ఖరీఫ్‌లో సాగు చేసిన పంట జులైలో వర్షాభావం వల్ల దెబ్బతిని కొంతమేర దిగుబడులు తగ్గాయి. నిరుడు ఇదే సమయానికి 3.50 లక్షల బస్తాలు ఉత్పత్తులు మార్కెట్‌కు రాగా ఈసారి 2.30 లక్షల బస్తాలు అధికంగా తీసుకువచ్చారు.

మార్కెట్‌కు అధిక రాబడి

2024-25 సంవత్సరానికి మార్కెట్ ఆదాయం లక్ష్యం రూ.6.10 కోట్లకుగాను ఇప్పటి వరకు రూ.3.18 కోట్ల వచ్చింది. నిరుడు ఇదే సమయానికి రూ.2.49 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది జులైలో తప్ప మిగతా నెలల్లో వర్షాలు సమృద్ధిగా కురవడం, చీడపీడల బెడద తగ్గడంతో వేరుసెనగ, పత్తి పంటల దిగుబడులు ఆశాజనకంగా వచ్చాయి. మెట్ట భూముల్లో దిగుబడులు కొంత తగ్గాయి. పత్తి దిగబడులు నిరుడు కంటే అధికంగా వచ్చాయి. ఈ ఏడాది మార్కెట్‌కు వేరుసెనగ దిగుబడుల రాక పెరిగింది. నిరుడుకంటే ఆదాయం ఎక్కువ వస్తుందని మార్కెట్ కార్యదర్శి పద్మావతి తెలిపారు. పత్తి దిగుబడులు ఆశాజనకంగా వచ్చాయి. దీనికి సంబంధించిన వ్యాపారుల వద్ద కూడా నిబంధనలకు అనుగుణంగా సెస్సు వసూలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

कॆनरा बैंक కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 15-12-118 నుండి 122, రెండవ అంతస్తు, దక్షిణ మాడ వీధి, శ్రీ గోవిందరాజ స్వామి గుడి, తిరుపతి-517501.
ఫోన్ : 9154166736; ఇ-మెయిల్: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతాలలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	ఎమ్మిగనూరు-II	కర్నూలు	1900 చ.అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ 04.11.2024 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది: 19.10.2024 ప్రదేశం: తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి సర్కిల్

మానవ హక్కులను పరిరక్షిద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : ప్రగతి రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నూలులో వాక్‌ఫర్ ఫ్రీడం కార్యక్రమం శనివారం జరిగింది. కొండారెడ్డి బురుజు వరకు నిశబ్ద ర్యాలీ నిర్వహించారు. మానవ శ్రమ దోపిడీ, లైంగిక దాడులు, గృహ నిర్బంధం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడాలని.. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

నేడూ పన్నులు చెల్లించొచ్చు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలకకు సంస్థ చెల్లించాల్సిన పలు రకాల పన్నులను సకాలంలో కట్టాలని నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ శనివారం కోరారు. ఆదివారం సెలవు దినమైనప్పటికీ నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ : **సమస్య:** కృష్ణానగర్‌లో కేఆర్-1/14 విద్యుత్తు స్తంభానికి వీధి దీపం వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు**

సమస్య: గణేశ్ నగర్‌లోని పలు వీధుల్లో కాలువలను శుభ్రం చేయాలి. వ్యర్థాలు పేరుకుపోయాయి. **- రమేష్**

సమాధానం: సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం.
– నగరపాలక సంస్థ అధికారులు

ఆటో.. నిబంధనలు ఎటో

కర్నూలు నగర పరిధిలో 6 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారు. సుమారు 25 వేల ఆటోలు ఉన్నాయి. వేలాది మంది వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఎక్కువ మంది ఆటోడ్రైవర్లు క్రమశిక్షణతో నిబంధనలు పాటిస్తున్నారు. మరికొందరి తీరుతో సమస్యలు ఎదురవుతున్నాయి. పలువురు నిబంధనలు పాటించడం లేదు. ఖాకీ చొక్కా ధరించాల్సి ఉండగా చాలామంది వేసుకోవడం లేదు. అతివేగంగా వాహనాలు నడుపుతుండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి.

ఎక్కడ పడితే అక్కడ ఆపేస్తూ..

ఆటోలను ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా ఆపుతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారులను విస్తరించకపోవడం.. నడిరోడ్డుపైనే ఆపుతుండటంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. పాత బస్టాండు, అంబేడ్కర్ కూడలి, ఆర్టీసీ బస్టాండు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి, సి.క్యాంపు కూడలి తదితర ప్రాంతాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు నిర్విరామంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించకపోవడంతో నిబంధనలు అమలుకావడం లేదు.





పట్టించుకునేవారే కరవు..

కర్నూలులో చాలామంది ఆటో డ్రైవర్లు కనీసం ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు స్పీకర్ల ద్వారా నిత్యం చెబుతున్నా ఖాతరు చేయటం లేదు. పోలీసులు జారీ చేసే టాప్ నంబర్లు కాదుకదా.. కనీసం రిజిస్ట్రేషన్ నంబరు కూడా రాయించుకోవడం లేదు. టాప్ నంబర్లు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నా పట్టించుకోవటం లేదు. పలువురి వద్ద డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ పత్రాలు ఉండటం లేదు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవటంతోపాటు వాహనాలను అతివేగంతో నడుపుతున్నారు.

కట్టుదిట్టంగా వ్యవహరించక..

కొందరు వ్యక్తులు తెలివిగా ఆటోలకు సంబంధించి టాప్ నంబరు పొందకుండా, రిజిస్ట్రేషన్ నంబరు రాయించుకోవడం లేదు. ఈ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు సైతం టాప్ నంబరు విషయంలో కట్టుదిట్టంగా వ్యవహరించడం లేదు. నేరాలకు పాల్పడుతున్న పలువురిని గుర్తించి పోలీసులు తెలివిగా గట్టి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. బాధితుల ఫిర్యాదును సైతం తీవ్రంగా పరిగణించడం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు దృష్టి సారించి వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రయాణికుల్లా నటిస్తూ..



టాప్ నంబరు, రిజిస్ట్రేషన్ నంబరు లేకుండా తిరుగుతున్న ఆటో

పలువురు వ్యక్తులు ఆటో దొంగల ముసుగులో చెలరేగిపోతున్నారు. ముగ్గురు నలుగురు ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నారు. ఒకరు ఆటో డ్రైవర్‌గా వ్యవహరిస్తే మరికొందరు ప్రయాణికులుగా నటించి అమాయకులను దోచుకుంటున్నారు. ఇటీవల ఎస్.నాగప్ప వీధికి చెందిన రాము కోల్స్ కళాశాల వద్ద ఆటో ఎక్కి కొండారెడ్డి బురుజు వద్ద దిగేసరికి ఆయన జేబులోని నగదు అపహరించారు. పల్లెల నుంచి వచ్చే వృద్ధులను ఆటోలో ఎక్కించుకుని వారి నగదు కొట్టేస్తున్నారు. పి.కోటకొండకు చెందిన మరియన్న మందులు తీసుకునేందుకు కర్నూలు రాగా బస్టాండు వద్ద ఆటో ఎక్కించుకున్న దొంగలు కళ్లుగప్పి డబ్బు అపహరించారు.

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

ఓర్వకల్లు న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యమని.. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని నంద్యాల జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. కేతవరం, పూడిచెర్ల, నన్నూరులో శనివారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.


పకడ్బందీగా పత్రాల పరిశీలన

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించి పత్రాల పరిశీలన పకడ్బందీగా చేస్తున్నట్లు డీఈవో శామ్యూల్ తెలిపారు. జిల్లా విద్యాశాఖలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో పత్రాల పరిశీలన జీసీడీవో స్నేహ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ 49 పోస్టులకు 1,953 దరఖాస్తులు వచ్చాయన్నారు. 672 మందిని పత్రాల పరిశీలనకు ఆహ్వానించగా 254 మంది హాజరైనట్లు చెప్పారు.

ఉద్యోగాల పేరుతో మోసం

వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఓ మార్కెటింగ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, బీసన్న డిమాండ్ చేశారు. వారు శనివారం మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికయ్యారని చెప్పి నిర్వాహకులు నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

హైకోర్టు బెంచి త్వరగా ఏర్పాటు చేయండి



సీఎంకు వినతిపత్రమిస్తున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పి.రవిగువేరా

కర్నూలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులో హైకోర్టు బెంచి త్వరితగతిన ఏర్పాటు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పి.రవిగువేరా కోరారు. ఆయన శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి విన్నవించారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులతో కలిసి వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షలు అందజేశారు.

సీనియారిటీ జాబితా విడుదల

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కారుణ్య నియామకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఉద్యోగాలు కల్పించేందుకు సీనియారిటీ జాబితాను ప్రచురించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే 26వ తేదీలోగా జిల్లా రెవెన్యూ అధికారికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. మొత్తం 133 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని.. జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో 31 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.

భూ సమస్యలపై 1,574 దరఖాస్తులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రీసర్వే పూర్తైన గ్రామాల్లో రెండో రోజు శనివారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. మొత్తం 1,574 దరఖాస్తులు వచ్చాయి. పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో దరఖాస్తులు అత్యధికంగా వచ్చినట్లు సర్వే ఏడీ మునికన్నన్ తెలిపారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి



సప్తవేదమ్మ (పాత చిత్రం)

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగర పరిధిలో విద్యుదాఘాతంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సప్తవేదమ్మ (28)కు భార్త గిరిబాబు, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరిది కృష్ణగిరి మండలం గోకులపాడు స్వగ్రామం కాగా బతుకుదెరువు కోసం కర్నూలు వచ్చారు. నీళ్ల కోసం మోటారు ఆన్ చేయగా విద్యుదాఘాతానికి గురయ్యారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కర్నూలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

○ కర్నూలు బండిమెట్టకు చెందిన ముత్తు (19) విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఇతని తండ్రి పేరు శ్రీనివాస వర్మ. అతను ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుండేవారు. ప్రకాశ్‌నగర్‌లో ఓ భవనంలో పనిచేస్తూ విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు వదిలారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

మోసగాడి అరెస్టు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన సురేష్ అనే వ్యక్తిని కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు శనివారం హైదరాబాద్‌లో అరెస్టు చేసినట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని పలు సంస్థలకు తాము సీఈవోలమని చెప్పి ఉద్యోగాలు ఇస్తున్నట్లు సంతోష్, సురేష్, ధనలక్ష్మి, శ్యాంప్రసాద్‌లు చెప్పి పెద్దసంఖ్యలో నిరుద్యోగులను మోసగించారు. కర్నూలులోని రిచ్‌మండ్‌కు చెందిన అనూష్‌తో పాటు మరో 18 మంది రూ.5 లక్షల చొప్పున రూ.95 లక్షలు మోసపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసులు ఈ ఏడాది జులై 23న కేసు నమోదు చేశారు. నిందితుల్లో ఒకరైన సురేష్‌ను అరెస్టు చేసి కర్నూలుకు తీసుకొస్తున్నట్లు తెలిసింది.

వివాహిత అదృశ్యం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు బిర్లాగడ్డ కాలనీకి చెందిన సరోజినీబాయి (42) అదృశ్యమయ్యారు. ఈనెల 15న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండాపోయారు. కుటుంబసభ్యులు కర్నూలు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

నాలుగిళ్లలో చోరీ



బీరువాలోని వస్తువులను అపహరించిన దొంగలు

ఓర్వకల్లు న్యూస్‌టుడే: మండలంలోని కాల్వ గ్రామంలో శనివారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలోని నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. రూ.8 లక్షల విలువైన నగదు, బంగారం అపహరించారు. ఎస్సై సునీల్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మహబూబ్ బాషా తన కుమార్తె వివాహం కోసం తీసుకొచ్చిన రూ.3 లక్షల నగదుతోపాటు 5 తులాల బంగారాన్ని దొంగలు అపహరించారు. వెంకటసుబ్బమ్మ ఇంట్లో రూ.40 వేలు, జాకీర్‌బాషా, దేశాయినూర్ ఇంట్లో చొరబడి నగలతోపాటు నగదు అపహరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

10 వాహనాల సీజ్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు ఏర్పాటు చేసుకుని తీవ్ర శబ్దాలు చేస్తున్న బైకులే లక్ష్యంగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక వెంకటరమణ కాలనీలో సీఐ మన్సురుద్దీన్ తమ సిబ్బందితో కలిసి శనివారం రాత్రి ప్రత్యేక ఉపకరణం ద్వారా బైకుల శబ్ద కాలుష్యాన్ని తనిఖీ చేశారు. అధిక శబ్దం వస్తున్న 10 వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.



బైకు సైలెన్సర్ తనిఖీ చేస్తున్న సీఐ మన్సురుద్దీన్, ట్రాఫిక్ పోలీసులు

పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం



చెక్కు అందజేస్తున్న ఎస్పీ జి.బిందుమాధవ్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం కృషి చేస్తున్నామని ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. అమరవీరులు, మరణించిన పోలీసులకు సంబంధించి వారి కుటుంబసభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శనివారం సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్ రమేష్ భార్య రాధ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఖాన్ భార్య నసీమా ఖాతూన్‌కు రూ.లక్ష చొప్పున కార్పస్ ఫండ్ చెక్కులు అందజేశారు.

పెట్టుబడి సాయం అందించాలి

వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: రైతులకు పెట్టుబడి సాయం తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం డిమాండ్ చేశారు. నగరంలోని సీఆర్ భవన్‌లో శనివారం మాట్లాడారు. గత కొద్ది రోజులుగా ఉల్లి, పచ్చిమిర్చి, పత్తి, కొర్ర తదితర పంటల ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలన్నారు.

పంటలకు ఇబ్బందులు లేకుండా చర్యలు



ఎస్ఈ బాలచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎల్లెల్సీ ఈఈ శైలేశ్వర్, ఇంజినీర్లు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాల్వ కింద పంటలు వేసుకున్న రైతులకు నీటి విడుదలలో ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని జలవనరుల శాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి ఆదేశించారు. కర్నూలులోని జలమండలి కార్యాలయంలో ఎల్లెల్సీ ఈఈ శైలేశ్వర్, ఇంజినీర్లతో శనివారం సమావేశమయ్యారు. ఖరీఫ్‌లో ఎల్లెల్సీ కింద 35 వేల ఎకరాలకుగాను 30 వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తున్నామని, జిల్లా సరిహద్దు వద్ద 670 క్యూసెక్కుల నీటి ప్రవాహముందని ఈఈ వివరించారు. ఐఏబీలో తీర్మానం మేరకు సాగు నీరు ఇచ్చేందుకు అవకాశముందన్నారు.

ఆర్చరీ క్రీడాకారులకు శిక్షణ



మెలకువలు నేర్పిస్తున్న సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే: మన్యం జిల్లా జోగంపేటలో త్వరలో జరిగే ఎస్జీఎఫ్ అండర్-14, 17 రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆర్చరీ జిల్లా సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య శనివారం నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో మెలకువలు నేర్పించారు.

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే: జోగంపేటలో నవంబరు 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే ఎస్జీఎఫ్ అండర్-14, 17 రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎడిపై పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్ డేవిడ్ శనివారం తెలిపారు.

ప్రజలపై భారం మోపొద్దు..

వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ట్రూఅప్ పేరుతో విద్యుత్తు ఛార్జీలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పాత నగరం సీపీఎం నాయకులు కె.రాజగోపాల్, షరీఫ్ డిమాండ్ చేశారు. పాత నగరంలోని విద్యుత్తు కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై సుమారు రూ.8 వేల కోట్ల భారం మోపడం బాధాకరమన్నారు. సీపీఎం నాయకులు రామకృష్ణ, రవికుమార్, పార్వతయ్య, ఖాజాపాషా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అందరూ సమానులే



జ్యోతి వెలిగిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: హిందూ సమాజంలో అంటరానితనానికి తావులేదని, అందరూ సమానమేనని న్యూఢిల్లీ వీహెచ్‌పీ కేంద్రీయ సామాజిక సమరసత ప్రముఖ్ దేవ్‌జీ రావత్ అన్నారు. కర్నూలు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని వీహెచ్‌పీ కార్యాలయంలో వీహెచ్‌పీ సమావేశాలను రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, వీహెచ్‌పీ భాగ్యనగర్ క్షేత్ర సంఘటనా కార్యదర్శి సత్యంతో కలిసి శనివారం ప్రారంభించారు.

పలువురికి తాఖీదుల జారీ

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: '89 పనులు.. రూ.6.99 కోట్లు నిధులు' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అప్పట్లో నగరపాలక ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఈఈలు వివరణ ఇవ్వాలని కోరుతూ నగరపాలక ఉన్నతాధికారులు తాఖీదులు జారీ చేశారు. ప్రస్తుతం కొందరు అధికారులు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. వారు సైతం వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

○ 'బిల్లులు పెట్టి..నిధులు మింగి' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నగరపాలక ఎస్ఈ రాజశేఖర్ పలు ఆదేశాలు జారీ చేశారు. సి.బిల్లులు పెట్టొదని.. అత్యవసర పనులకు టెండరు ప్రక్రియ జరిపి వాటికి మాత్రమే సి.బిల్లులు పెట్టాలని సూచించారు.

స్పందనకు వందనం

CT SCAN TECHNICIANS
(సిటి స్కానింగ్ టెక్నీషియన్స్)
మరియు
MICROBIOLOGIST
కావలయును

ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా స్పందన క్యాంపస్ లో ప్రారంభించబడు 32 Slices GE CT Scan ను ఆపరేట్ చేయుటకు - అనుభవమున్న CT SCAN TECHNICIANS, MICROBIOLOGIST లు కావలయును.

గమనిక: క్రమశిక్షణ, సత్ప్రవర్తన, అంకితభావం లేనివారు అప్లై చెయ్యకండి!

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్:
949 4100 155
(8AM to 1PM, 6PM to 8PM)
944 028 9919
(6AM to 3PM, 5PM to 10PM)
స్పందన హాస్పిటల్
Whats app: Details & Qualification, before you call.

'విష్ణువర్ధన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు తగవు'

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : మద్యం దుకాణాల విషయంలో రౌడీలను పంపాల్సిన అవసరం విష్ణువర్ధన్ రెడ్డికి లేదని.. గూడూరు సుధాకర్ రెడ్డి, నాగరాజు యాదవ్‌లు కొందరు అవకాశవాదులతో కలసి లేనిపోని అభాండాలు మోపారని కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆకెపోగు జయన్న, సీనియర్ నాయకులు కేఈ వేమన్న గౌడ్, తెదేపా గూడూరు మండల అధ్యక్షుడు సురేశ్ అన్నారు. వారు శనివారం కర్నూలులో మాట్లాడారు. నిబంధలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణంపై స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని.. దీనిని పట్టించుకోకుండా విష్ణువర్ధన్‌రెడ్డి మనుషులు మూసివేయిస్తున్నారని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కల్లూరు మండల పరిధి రేమడూరు గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేశారు. తహసీల్దారు ఆంజనేయులు, మండల సర్వేయర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నెరవాడ గ్రామంలో శనివారం పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అక్రమ కుళాయి కనెక్షన్లు ఉన్నట్లు ఫిర్యాదులు రావడంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అక్రమ కనెక్షన్లు గుర్తించేందుకు ఏఈలకు వార్డులు కేటాయించారు.

కర్నూలు క్రీడలు(బి.క్యాంపు), న్యూస్‌టుడే: తిరుపతిలో ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్-17 బాలుర విభాగంలో కర్నూలు క్రీడాకారుడు ప్రణవ్ శ్రీరామ్ 78 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఇతడిని మాజీ ఎమ్మెల్యే గఫూర్ ప్రత్యేకంగా అభినందించారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వడ్డెగేరిలోని నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు ఇంటర్నేషనల్ ఛారిటీ ఎయిడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డా.నౌషద్ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం కస్తూరి, ఉపాధ్యాయుడు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : బేడ బుడగ జంగం కులం ఏ రిజర్వేషన్‌లో లేకపోవడంతో నష్టం కలుగుతోందని ఏపీ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ అన్నారు. ఆయన శనివారం కలెక్టర్ పి.రంజిత్‌బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. రిజర్వేషన్లు వర్తించేలా చూడాలని కోరారు.

అసంపూర్తి పనులు.. రాకపోకలకు అవస్థలు



శరీన్‌నగర్ 31వ వార్డులోని ఓ వీధిలో కాలువల నిర్మాణం చేపట్టారు. గుంతలు తవ్వి పనులు చేపట్టారు. రహదారులపై మట్టి కుప్పలు పోసి వదిలేశారు. ఫలితంగా రాకపోకలకు సమస్యలు ఎదురవుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న దీప్తి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సెట్కూరు సీఈవో దీప్తి అన్నారు. సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుల శాఖ-సెట్కూరు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సదస్సుకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ సివి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎక్సైజ్ శాఖ సీఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల మత్తు పదార్థాల వాడకం, నేరాలు పెరిగాయని, అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా 100, 181, 1930 టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసిందన్నారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : మత్తు పదార్థాలతో ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ అన్నారు. వైద్య కళాశాలలో డా.సాయిసుధీర్ అధ్యక్షతన శనవారం అవగాహన సదస్సు జరిగింది. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ప్రభాకరరెడ్డి, డాక్టర్ పృథ్వీ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu